Regd No. M 1118

సంపుటం 49 సంచిక 140

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

మంగళవారం 21 8-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

	రూ.	నయాపై
సంవత్సరం చందా	13	00
అర్ధ సంవత్సరం చందా	6	50
విడి ప్రతి		25

భారతి (సాహిత్య మాసపత్రిక)

సంవత్సరం చందా	12	00
అర్ధ సంవత్సరం చందా	6	00
విడి ప్రతి	1	00

ఆంధ్ర పత్రిక చందా వివరం

దినపత్రిక ఆదివారపు సంచికతో సహా

	రూ.	నయాపై
సంవత్సరం చందా	28	00
అర్ధ సంవత్సరం చందా	14	00
మూడు మాసముల చందా	7	00
నెల చందా (పోస్టుద్వారా)	2	50
విడిప్రతి సాధారణ దినము లో		7
ఆదివారపు దినపత్రిక		13

(చందాలు ముందుగా చెల్లించవలెను)

భారత్ స్వయంగా అణువిద్యుత్ కేంద్రాలు నెలకొల్పగల స్థితికి వచ్చింది

ఇంతవరకూ సాధించిన అభివృద్ధి ప్రశంసనీయమని శ్రీ నెహ్రూ వెల్లడి

లోక్‌సభలో చర్చకు బిల్లు ప్రతిపాదన: సెలెక్టు కమిటీకి పంపాలన్న కోర్కెకు ప్రధాని తిరస్కృతి

ఉత్పత్తి, వినియోగవ్యవహారాలన్నీ అణుశక్తి సంఘం పరం

న్యూఢిల్లీ, ఆగస్టు 20

అణుశక్తి అభివృద్ధి విషయంలో భారతదేశం ఇంతవరకు సాధించిన అభివృద్ధి ప్రశంసనీయమని, ముందు ఇంకా బాగా పని చేయవచ్చునని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో వివరించారు.

లోక్‌సభలో అణుశక్తి అభివృద్ధికి, అదుపుకూ సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టేటప్పుడు ప్రధాని ఇలా చెప్పారు: గడచిన కొద్ది సంవత్సరాలలోనే ట్రాంబేలోని అణుశక్తి కర్మాగారం బాగా అభివృద్ధి చెందింది. ఇప్పుడు మనం అణు విద్యుత్పత్తి కేంద్రాలను స్థాపించుకోగల స్థితిలోకి వచ్చాము. అందువల్ల అణుశక్తి స్వయం పోషణకు, అందువల్ల అణుశక్తి స్వయం పోషణకు దారితీసే పరిస్థితులు ఏర్పడినట్లే. కాబట్టి పరిశోధనకు, అభివృద్ధికి, ఉత్పత్తికి, వినియోగానికి సంబంధించిన అన్ని అంశాలపై పూర్తి అధికారం కలిగిన ఒక సంస్థ ఏర్పడవలసి వుంది. ఈ బిల్లు ఆ పని చేయడానికి ఉద్దేశింపబడినది.

ఈ బిల్లుపై కొంతమంది సభ్యులు పలు సవరణలు ప్రతిపాదించారు. ఈ సవరణలలో కొన్ని బిల్లు ప్రజాభిప్రాయం నిమిత్తం ప్రచారంలో, పెట్టాలని, బిల్లును పరిశీలన సంఘానికి పంపాలని కోరారు. కాబట్టి ఈ సవరణలు ఎంత మాత్రం ప్రయోజనకరంగా లేవు. ఇదివరకే దీనిని పంపడానికి అనుమతించబడలేదు.

"అణుశక్తి విషయంలో ప్రపంచంలో ఎన్నో మార్పులు జరిగాయి. అందువల్ల 1948 లో సభ్యులు అనుమతించిన శాసనం అర్థరహితం అయిపోయింది. ఇప్పుడు దానికి సవరణలు తెస్తే సరిపోతుందనిపించింది. అంటారా ప్రభుత్వానికి ఇట్లా చేయడం ఇష్టంలేదు. అందువల్ల పాత చట్టాన్ని రద్దుచేస్తూ, కొన్ని సూచనలతో ఈ బిల్లును చేయడం జరుగుతున్నది.

ఈ బిల్లు ప్రకారం ఇకనుండి అణుశక్తి కార్యక్రమాలకు సంబంధించిన అన్ని అంశాలపై పూర్తి అధికారం ఈ బిల్లు కేంద్రానికి ఇస్తున్నది. అణుశక్తికి సంబంధించి కొత్తగా కనుగొనబడిన సంగతులు ఈ దేశంలో పేటెంటులయ్యే విధంగా లేకుండా ఈ బిల్లు చేస్తున్నది. అట్టి చట్టాన్ని సరిచేయడం దేశంలో అణుశక్తి అభివృద్ధికి ప్రతిబంధకం అవుతుంది. కనుక, అట్టి విషయాలలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి కారణాలవల్ల ప్రతిబంధకాలు లేకుండా పని చేయడం అవసరం కనుక, ఈ బిల్లులో ఈ ఏర్పాటును ఇట్లా చేశాము.

శ్రీ నెహ్రూ బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత శ్రీ హెచ్. వి. కామత్ సభ వారు దీనిని సూక్ష్మ పరిశీలనచేసేందుకు వీలులేదని, సభ కార్యక్రమ నియమాల (69 వ నిబంధన) ప్రకారం చర్చపాలయేందుకు ప్రతిబంధకం ఏర్పడుతున్నదని అ 69 వ నిబంధనకు ఇది అనుగుణంగా లేదని ఒక అభ్యంతరాన్ని లేవనీశారు. కాని సభాపతి దానిని త్రోసి శారు.

సభా కార్యక్రమ నిబంధనలలో 69 వ నిబంధనకు ప్రకారం కానక్షం కాలోన్న బిల్లు బిల్లు ఎంతఖర్చు ఏర్పాటుగా అవుతుందో, అందులో ఎంత ఆదాయమో, ఎంతకాదో చెప్పవలసివుంటుందని, ఇప్పుడు ఈ బిల్లు సందర్భంలో ప్రభుత్వం అటువంటి లెక్క ఏమీ ఇవ్వలేదని శ్రీ కామత్ వాదించారు. అంతేగాక ఈ ఖర్చుల వివరాలను బిల్లులోనే పొందుపరచవలసి వుంది. పెద్ద అక్షరాలతో గాని, లేక "ఇటాలిక్స్"లో గాని చూపించాలనిగూడా ఈ నిబంధన అవసరాన్నిస్తున్నది.

శ్రీ కామత్ ఈ అభ్యంతరానికి న్యాయమంత్రి శ్రీ ఏ. కే. సేన్ సమాధానం చెప్పారు. 69 వ నిబంధన ప్రకారం ప్రభుత్వం ఇందుకు అయ్యే ఖర్చులను సరిచేసిన అంచనాలను ఇవ్వవలసివున్నా, అ ఇవ్వడం బాధ్యమైనదే ఇవ్వాలని అనిబంధనే చెబుతున్నదని, ఇప్పుడుతూ బిల్లు విషయంలో ఆ అంశాలు ఇవ్వడం సాధ్యపడలేదని బిల్లుకు అనుబంధంగావున్న ఆర్థిక నివేదికలో ప్రభుత్వం ఈ విషయాన్ని తెలియజేసి వున్నదని తెలియజేశారు.

న్యాయమంత్రి వాదాన్ని సభాపతి అమోదించారు. ప్రభుత్వం ఈ బిల్లు పెట్టి, ఆ 69 వ నిబంధనను అతిక్రమించడం లేదన్నారు.

ఇక బిల్లులో ఖర్చుకు సంబంధించి అంశాలను పెద్ద అచ్చులలోనో, లేక ఇటాలిక్స్‌లోనో, అచ్చు వేయించవలసిందిగా తాను తన శాఖను కోరబోతున్నట్లు న్యాయమంత్రి శ్రీ సేన్ తెలియజేశారు. ఆ విషయాన్ని తన శాఖపాటించేటట్లు చూడగలమని హామీ ఇచ్చారు. ప్రస్తుతానికి బిల్లులోవున్న అట్టి అంశాలను తాను సభవారి దృష్టికి తేగలనని తెలియజేశారు.

భూమిచుట్టూ కొత్తగా అణు ధార్మికశక్తి ప్రసార మండలం

అమెరికా అణ్వస్త్ర పరీక్షల ఫలితం

బోల్డర్ కొలరాడో, ఆగస్టు 20

జూలై 9-న అమెరికా ఆకాశంలో చాలా ఎత్తున జరిపిన అణ్వస్త్రపాటవపరీక్ష పర్యవసానంగా భూమిచుట్టూ కొత్తగా ఒక అణుధార్మికశక్తి ప్రసారమండలం ఎర్పడిందట.

ఈ మండలం కొంతకాలంబాటు, అంటేబహుశా కొన్ని నెలలు లేదా సంవత్సరాలవరకూ మాత్రమే వుండవచ్చునని ఇక్కడి అంతరిక్ష పరిశోధనశాలకు చెందిన డాక్టర్ జేమ్స్ వార్విక్ అన్నారు.

డాక్టర్ వార్విక్ ఇంకా ఇట్లా అన్నారు: ఆకాశంలో కొత్త ప్రాంతం నుంచి కిట్టు తిరంగాలు రావటం మొదలు పెట్టటంతో ఈ మండలం ఏర్పడినట్లు కనుగొన్నాము. ఈ కొత్త తిరంగాలు కొన్ని పాత తిరంగాలకు అడ్డురావచ్చు. డాక్టర్ జేమ్స్ వాన్ అలెన్ ఇదివరకే కనిపెట్టిన అణుశక్తి ప్రసార మండలానికి దీనుపనే ఇది ఏర్పడింది (ఆ మండలాన్ని అయన పేరిట వాన్ అలెన్ మండలం పేర్కొనవచ్చు అని అనడం జరుగుతున్నది) అమెరికా ప్రేల్చిన అణ్వస్త్రం అణుశక్తి ప్రసార మండలాన్ని చాలా దట్టం చేసింది.

డాక్టర్ జేమ్స్ వాన్ అలెన్ రాయిటర్ విలేకరితో మాట్లాడుతూ ఈ విషయమై ఇట్లా అన్నారు: అమెరికా జరిపిన ఆ పాటవపరీక్ష మామూలు అణుశక్తి ప్రసార మండలం దిగువ భాగంలో అణుశక్తి ప్రసారాన్ని చాలా అధికం చేసింది. ఈ కొత్త మండలం భూమి నుంచి 250 కిలోమీటరు 1000 మైళ్ల వరకూ వుండవచ్చు. వాన్ అలెన్ మండలం భూమి నుంచి 400 కిలోమీటరు 40 వేల మైళ్ల వరకూ వున్నట్టు అంచనా వేయబడింది.

భూమి సమీపంలోనే అంతరిక్ష పరిశోధనలు

తాము ఇక భూమినుంచి ఆకాశదూరం పోకుండానే అంతరిక్షం గురించి కొత్త విశేషాలు కనుగొనగలమని సోవియట్ శాస్త్రజ్ఞుడు ఇవాన్ అస్తోబోలెవ్‌స్కీ అన్నారు.

సోవియట్ విజ్ఞానపరిషత్తు సభ్యుడైన శ్రీ అస్తోబోలెవ్‌స్కీ "టాస్" విలేఖరితో మాట్లాడుతూ ఇంకా ఇట్లా అన్నారు: వ్యోమగాములు యాదృచ్ఛిక అంతరిక్షంలోకి ఎగిరిపోవటం, కక్ష్యలలో మారటం బృందాలుగా ప్రయాణించటం అంతరిక్షంలో కేంద్రాలు ఏర్పరచటం అంతరిక్షయుతులు నిర్మాణమైన, పాడవిచేలను ఏకకాలంలో అంతరిక్షయాత్రికి పంపటంద్వారా మేము నిజంగా నిరూపించింది ఇదే. గొందు అంతరిక్ష నౌకలు పక్కపక్కనే, ఒకే వేగంతో ప్రయాణించటం సాధ్యమని తేలింది.

ఈ రీతి సంపాదించిన అనుభవాన్ని ఏదొక ప్రయోజనార్థం వినియోగించేటందుకు, రష్యా ఇకమీదట అమెరికా వారి 'ట్రాన్సిట్' 'కైరోస్' ఉపగ్రహాలవంటి వాటిని పరిశోధనల నిమిత్తం ప్రయోగిస్తుంది.

25 మంది చైనా వారి ఒప్పగింత

లోక్‌సభలో దత్తార్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 20 ఈ సంవత్సరం మే 1 లగాయతు జూలై 31 వరకూ 25 మంది చైనా వారిని మన దేశంనుంచి ఒప్పగించినట్లు దేశీయ వ్యవహారాల సహాయ మంత్రి బి. ఎన్. దత్తార్ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

శ్రీ బి. ఎన్. భారత ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ శ్రీ దత్తార్ ఇంకా ఇట్లా అన్నారు: ఏరిలో ఎవరినీ మంచి అయినా సమాచార ప్రసార యంత్రాన్ను ఎట్టకొనడం దీ లేదీ చెప్పలేను. కాని కళిద్రోహ కార్య కలాపాలు కారణంగానే వారిపందరినీ బహిష్కరించాము. వారిలో కొందరిని అరెస్టు చేసి కోర్టులలో హాజరుపరచటంకూడా జరిగింది.

కాలింపాంగ్ ప్రాంతంలో చైనా వారి కార్య కలాపాలగురించి ఒకరు ప్రశ్నించగా, కాలింపాంగ్ చుట్టుపట్టవున్న చైనా వారిపై ప్రభుత్వం గట్టి నిఘా వేసి వున్నదని శ్రీ దత్తార్ జవాబు చెప్పారు.

ఏడుగురు బిడ్డలు ఏడిపోలు

నీగ్రో తల్లి ఆవేదన

క్వీన్స్, ఆగస్టు 19 పక్కి పక్కి ఏడుస్తున్న ఒక నీగ్రోతల్లి తన 12 మంది బిడ్డలలో 7 గురు బోటు ప్రమాదంలో ఎలా ప్రాణాలు పోగొట్టుకున్నదీ గుండెలు తరుక్కుపోయేట్టు చెప్పింది. ఈవిడ వయస్సు 36 సంవత్సరాలు. పేరు శ్రీమతి మూటయ్ వాట్సన్.

ఆదివారంనాడు పాఠశాల ఉపాధ్యాయుడు జోసెఫ్ బోయ్యో కలిసి 4 14 ఏండ వయస్సు మ్యగల ఎల్లలు ఎమిహాపగల ఒక పరస్పర విహారార్థం వెళ్ళారు. మొత్తం 18 మంది బోటు మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఒక పిల్లవాడు మాత్రం ఒక జాలరి సహాయంతో తగుపడవచ్చాడు. శ్రీమతి వాట్సన్ ఇలా అన్నది.

"నా బిడ్డలు ఎన్నాళ్ళనుంచో ముస్తాబవుతున్నారు. వెళ్ళాలని అసలు నేనుకూడా వారివెంట పడదామనుకున్నాను. కాని నా వెళ్ళలేకపోయింది. అందుకని అమెరికాలోని ఇంటివద్దనే వుండిపోయాను. మధ్యాహ్నం ఒక పోలీసు గారిని పరకొత్తుకుంటూ వచ్చి చెప్పింది 'నీ పిల్లలు బోటు ప్రమాదానికి గురయ్యారు. వెళ్ళి చూసుకో' మని హడావిడిపడుతూ వెళ్ళాను. నా పిల్లలు క్షేమంగా కనుపించారు. పంబరపడ్డాను. వారు గట్టుమీద నిలబడి నీటిలోకి చూస్తున్నారు. అంతా ప్రాణంతోనే వున్నారు."

"అంతే! చటుక్కున వారు నా వైపు తిరిగి అన్నారు 'అమ్మా అంతా పోయారు. ఏడుగురూ ఏమయ్యారో తెలియదు' అని.

ఇంతకూ ఈ 18 ఏండ పుర వాడు జాన్ నిలబడి చూసింది నీటి లోకాదు, తన తమ్ముళ్ళంతా మునిగిపోయి ప్రాణాలు కోల్పోతుంటే చిప్పహాయంగా గట్టుమీద నిలబడి చూశాడట.

బియ్యం మండలాలు ఇంతలో రద్దుకావు

స్వయంసమృద్ధిచేకూరలేదని పాటిల్ వెల్లడి

ఆంధ్రలో రవాణాచిక్కులు · మంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20:

బియ్యం సందర్భంలో దేశం ఇంకా స్వయంసమృద్ధిని సాధించలేదని, అందువల్ల ప్రస్తుతం అమలులోవున్న రవాణా నిర్బంధాలను రద్దు చేయటం ఇప్పుడు కుదరదనీ ఆహారమంత్రి ఎస్. కె. పాటిల్ ఇవ్వాళ లోక్‌సభలో అన్నారు.

బియ్యం విషయంలో స్వయంసమృద్ధి దాదాపు ఏర్పడింది కదా మరి దేశాన్నంతటినీ ఒక మండలంగా ఎంచి, ప్రస్తుత రవాణా నిర్బంధాలను తొలగించకూడదా అని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అడిగారు. దానికి శ్రీ పాటిల్ పైజవాబు చెప్పారు.

అంతకుముందు ఉపమంత్రి ఎ. ఎం. థామస్ శ్రీ విభూతిమిశ్రా ప్రశ్నకు ప్రత్యుత్తరంగా, ఇప్పటి ప్రాంతీయ నిర్బంధాలను ఎందుచేత తొలగించ వీలు లేదో ఇట్లా వివరించారు: 1960-61లో బియ్యం ఉత్పత్తి 88.6 మిలియన్ టన్నులకు పెరిగింది కాని ఈ ఏడాది 48 వేల టన్నులు తగ్గింది. ఈ యేడాది కూడా గిందటి సంవత్సర లో జరిగే ఉత్పత్తి ఉన్నట్లయితే ఈ నిర్బంధాలను తొలగించే విషయం ఆలోచించే వాళ్ళం.

తూర్పుమండలంలో ఈ నిర్బంధాల వల్ల గడచిన కొలదిమాసాలలో బెంగాల్‌లో బియ్యం ధర పెరిగిపోయిందన్నది ప్రభుత్వానికి తెలుసునా అని శ్రీ మంబాదా అడిగారు. ఒరిస్సా, బెంగాల్ రాష్ట్రాలను తూర్పు మండలంగా ఏర్పాటుచేసిన తర్వాత బెంగాల్‌లో ఆహారపరిస్థితి వాళ్ళు తృప్తికరంగా వుంటోందని శ్రీ థామస్ జవాబు చెప్పారు.

రవాణా నిర్బంధాలను పూర్తిగా రద్దు చేయటం సరైన నిలకడకు తోడ్పడుతుందా అని శ్రీ పి. వెంకటరామ బ్బయ్య ప్రశ్నించారు. నిర్బంధాలను పూర్తిగా తొలగించగల స్థితికి మనం ఇంకా రాలేదనీ, తుదకు మండలాలనేగాని లేకుండాచేస్తే పుట్టుకొంటో, ఇప్పటి మండలాలను విస్తృతం చేయటమే ప్రస్తుత విధానమనీ శ్రీ థామస్ ప్రత్యుత్తరమిచ్చారు.

శ్రీ మొంటికంటి తిరుమలరావు అడిగినదానికి జవాబుగా వర్షపు రవాణా ఇబ్బందికూడా ఈ నిర్బంధాలు తొలగించకపోవటానికి ఒక కారణమని శ్రీ థామస్ అన్నారు. ఒకే మండలంలో కూడా ఎగుమతిభాగాలు రవాణాకలు కొన్ని చిక్కులు కలుగుతున్నాయనీ, అది ముఖ్యంగా ఆంధ్రలో కనిపిస్తుందనికూడా శ్రీ థామస్ అన్నారు.

తృతీయ ప్రణాళిక లక్ష్యం అసాధ్యంగాదు

తృతీయ ప్రణాళికాంతానికి వ్యవసాయోత్పత్తి 100 మిలియన్ టన్నులు వుండాలనే లక్ష్యం అసాధ్యమైనదిగా కనిపించటంలేదని శ్రీ పాటిల్ అనుబంధ ప్రశ్నలకు ప్రత్యుత్తరమిచ్చారు.

ఈ ప్రణాళికాంతంలో మొదటి సంవత్సరానికి నిర్ణయమైన కొన్ని లక్ష్యాలు ఎందుచేత సాధింపబడలేదని అ ప్రశ్నలు వేసినవారు అడిగారు. వ్యవసాయ ఉత్పత్తి విషయంలో అట్లా ఏడాదికాపోడాదని విడదీసిచూడరాదనీ, ఒకసంవత్సరం తక్కువ ఉత్పత్తి ఉంటే మరోసంవత్సరం ఎక్కువ ఉత్పత్తి ఉండవచ్చునని, కనుక మొత్తం లక్ష్యం సాధింపగలిగామా లేదా అన్నది చూసుకోవాలని శ్రీ పాటిల్ అన్నారు.

డా॥ రాజేంద్రప్రసాద్ స్వస్థత

ఆదిమజాతి సంఘం సమావేశంలో ప్రసంగం

హైదరాబాద్, ఆగస్టు 19: భారత దేశపు మాజీ రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్‌కు స్వాస్థ్యం చేకూరినట్లు తెలిసింది. తమ 'లేక్ వ్యూ' అతిథిభవనంలో ఆయన పాలాన్ని ఆదిమజాతి సంఘ సమావేశాలకు హాజరై సవారు ఈ వార్త వెల్లడించారు.

డా॥ రాజేంద్రప్రసాద్ తమ ఆరోగ్యం బాగు పడ్డుటకు సేందుకు ఒకమాసం నుండి ఇక్కడ ఉంటున్న విషయం విదితమే.

ఆదిమజాతిసంఘ సమావేశంలో డా॥ రాజేంద్రప్రసాద్ పరిషత్సభ్యులు తమ కార్యక్రమాన్ని సేవాధర్మంగా భావించి పెంపొందించవలసి కొండజాతులవారు కూడా జీవితంలో ఒకభాగమేనని, వారిని ఉద్ధరించటంకూడా మన కర్తవ్యమని అన్నారు.

రెండవఅణువిద్యుత్ కర్మాగారం

రాజస్థాన్‌లో స్థల నిర్ణయం· లోక్‌సభలో వెలడి

న్యూఢిల్లీ, ఆగస్టు 20: 200 మెగావాట్ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల ఒక అణు విద్యుత్ కర్మాగారాన్ని రాజస్థాన్‌లోని కోటా జిల్లాలోవున్న ప్రతాప్‌సాగర్‌లో నెలకొల్పేందుకు భారత ప్రభుత్వం నిశ్చయించిందని కేంద్ర న్యాయశాఖమంత్రి అశోక్ సేన్ నేడు లోక్‌సభలో అణుశక్తి బిల్లుపై చర్చకు ప్రధాని తరఫున జవాబు ఇస్తూ ఈసంగతిని వెల్లడించారు.

తారాసింగ్, ఫతేసింగ్ విడుదల

చండీగఢ్, ఆగస్టు 20: అకాలీదళం నాయకుడు మాస్టర్ తారాసింగ్‌ను వ్యతిరేక వర్గం నాయకుడు ఫతేసింగ్‌కు, వారి అనుచరులు యావన్మందిని విడుదలచేశారు.

సంగరేణి గనులకు ప్రత్యేక ఆదనపు సహాయం

కేంద్రప్రభుత్వం హామీ ఈఏడు రు 2½ కోట్లు అప్పులు; 3¼ కోటు వాటా పెట్టుబడి

న్యూఢిల్లీ, ఆగస్టు 20 తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో సింగరేణిగనుల అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చెయ్యడానికి అయ్యే యాభైశాతం ఖర్చు భరించడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది.

రాష్ట్రప్రభుత్వం ఈ కార్యక్రమం అమలుకు తలపెట్టిన నిధులు సమకూర్చుకలిగే స్థితిలో లేనందున కేంద్ర ప్రభుత్వం పై నిర్ణయానికి వచ్చింది.

సింగరేణిగనుల కంపెనీ కాలాన్ని 1961 వార్షికనివేదిక ఈపాక రాజ్య ధిముంగు ఉంచాలా కేంద్రప్రభుత్వం ఇవ్వజూపిన సహాయం ఏ విధంగా ఉండాలి, ఆ పథకం నిర్వహణలో ఎంతవరకు తోడ్పాటు కల్పించుకోవాలి అన్న విషయాలపై రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతింపులు సాగుతున్నట్లు నివేదికలో పేర్కొన్నారు.

ఈలోగా కంపెనీకి మొత్తం రు 2½ కోట్లు లోబడిన రెండు ఋణాలు రెండు సజావుగా చేశారు. మరో 3¼ కోట్లు ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేకించారు. ఇందులో రు 3 కోట్ల 25 లక్షలు పేర్ కాపిటల్ గానూ రు 25 లక్షలు అప్పుగానూ ఇస్తారు.

కొత్త గూడెంలో కొత్తగా నెలకొల్పనున్న 60 మెగావాట్ల విద్యుదుత్పత్తి కేంద్రాలకు కావలసిన బొగ్గు సరఫరా చేయగలిగేందుకు అదనంగా 5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని కంపెనీ యోచిస్తున్నది.

ఈ ఏడు బొగ్గు ఉత్పత్తి 8¼ లక్షల టన్నులు తగ్గినా, కంపెనీ రు 14 లక్షల 91 వేల అధికంగా లాభం సంపాదించగలిగింది. ఈ కారణంగా డివిడెండ్ ఆర్థికాతం పెరిగింది. కంపెనీకి ఈసంవత్సరం రు 56 లక్షల 86 వేల నికర లాభం వచ్చింది. గత సంవత్సరం రు 41 లక్షల 44 వేల మాత్రమే వచ్చింది. 1960 లో 7 శాతం డివిడెండ్ పంచిపెట్టారు.

కలకత్తా, ఆగస్టు 19 నేడు కేంద్ర కలకత్తాలో ఒక ట్రాం కారు, ప్రభుత్వబస్సు ముఖాముఖి ఢీకొనటంతో 19 మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరికి బలమైన గాయాలు తగిలాయి.

భారత ఆకాశ పరిధి అతిక్రమణ

విమానాలను కూల్చివేయటం విధానంకాదని శ్రీ కృష్ణమీనన్

న్యూఢిల్లీ, ఆగస్టు 20 మన ఆకాశ పరిధిలోకి అతిక్రమించి వచ్చే విమానాలను కూల్చివేయటం ప్రస్తుతం ప్రభుత్వవిధానం కాదని రక్షణమంత్రి కృష్ణమీనన్ నేడు రాజ్యసభలో అన్నారు.

"చైనా విమానం ఏదైనా మీ ఆకాశ పరిధిలోకి అతిక్రమించినట్లే దానిని కూల్చివేయండి" అని చైనా వారు చేసిన 'సవాల్'ను ప్రభుత్వం ఎంగుకు స్వీకరించలేదని శ్రీ ఎ. బి. వాజపేయి అడిగారు.

పంతొంది విలువ కట్టటం జరిగిం తర్వాత అని సమాధానం చెప్పారు.

శ్రీ బిశెన్‌రాయ్ ఈ విమానాల వివరాలు, ఇవి బాంబుల ఎత్తు మొదలైన విషయాలనుకూడా ఈ ప్రతిపాదనలో పరిశీలిస్తున్నారా! అని ప్రశ్నించారు.

దానికి సమాధానంగా శ్రీ కృష్ణమీనన్ ప్రతిపక్షం నేకరించిన పోల్చి పరిశీలించుకో వాల్సిన విషయాలలో అవి అంగీకరించగలేదని అన్నారు.

శ్రీ రామారెడి ప్రశ్నకు సమాధానంగా రక్షణమంత్రి విమానాలు, వాటి యంత్రాలు (ఇంజను) వంతెంగా తెలియారుచేసుకోవటమే ప్రభుత్వ నిర్ణయమని రక్షణశాఖమంత్రి వెల్లడించారు.

బోయింగ్ విమానాల కొనుగోలు

మన ప్రతినిధివర్గం నివేదిక ఏమీ రాలేదని మీనన్ వెల్లడి· కొనుగోలుఖరారైనతర్వాతచెప్పగలిగినదంతాచెబుతామనిహామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 20

జెట్ విమానాల కొనుగోలు విషయమై ప్రస్తుతం మాస్కోలో వున్న మన ప్రతినిధివర్గంనుంచి నివేదిక ఏమీ ప్రభుత్వానికి అందలేదని భారతరక్షణశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఈ వేళ రాజ్యసభలో ప్రశ్నల సమయంలో వెల్లడించారు.

బ్రిటన్ రష్యాలలో వున్న మన ప్రతినిధివర్గం నివేదికలు పూర్తి సమాచారం వచ్చిన తర్వాత అనువైన సమయంలో ప్రభుత్వం ఈవిమానాల కొనుగోలుపై తుదినిర్ణయం చేస్తుంది కూడా శ్రీ కృష్ణమీనన్ చెప్పారు.

శ్రీ ఎ. బి. వాజపేయి ప్రశ్నకు సమాధానంగా శ్రీ మీనన్ బ్రిటన్‌లో వున్న ప్రతినిధివర్గం నుంచి నివేదిక అందిన, రష్యాలోని ప్రతినిధివర్గం తిరిగి వచ్చేగాని వారి నివేదిక అందదనీ అన్నారు.

తుదినిర్ణయం జరిగిన తర్వాత 'పార్లమెంటు' సమాచారాన్ని ఇవ్వగలమని రక్షణమంత్రి వెల్లడించారు.

దానిమీద శ్రీ వాజపేయి బ్రిటిష్ విమానాల విషయంలో మన అందిన నివేదిక అనే విషయంలో విముఖంగా వుందో సుముఖంగా వుందో ఈ సభ తెలుసుకోగూడదా అని ప్రశ్నించగా శ్రీ మీనన్ "ఏ నివేదికా కూడా ఒక విషయంపై పైముఖ్యంగాని సుముఖత అంటూ గాని పూరిగా వుండవు. వుండగు దేశపరిస్థితులు అవసరాలు స్థోమతుల విలువకట్టటమే జరిగేది" అన్నారు.

సోవియట్ విమానాల (మిగ్) కొనుగోలుపై ప్రభుత్వం ఎప్పుడు తుది నిర్ణయం జరుగుతుందని శ్రీ బి. కె. ఘోష్ ప్రశ్నించగా శ్రీ కృష్ణమీనన్ "పూర్తి వివరాలు లభ్యమై పరిశీలనా

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

(ప్రాజెక్టు డిపార్టుమెంటు-నాగార్జునసాగర్ ప్రాజెక్టు

Sub

1-ఎ నాగార్జునసాగర్ కుడికాల్వ త్రవ్వకం మైలు 121-6-613 నుండి మైలు 122-1-613

1-బి మైలు 122-1-613 నుండి మైలు 122-5-283

2-ఎ మైలు 122-5-283 నుండి మైలు 123-3-283

2-బి మైలు 123-3-283 నుండి మైలు 123-7-283

Ref ఏప్రిల్ నెలలో ప్రచురింపబడిన నోటీసు

పై పేర్కొనబడిన పనులకు టెండర్లు తీసుకొనుటకు కాలపరిమితి 18-9-62 సాయం 4 గంటలకు పొడిగించడమైనది

టెండరు ఫారములకు దరఖాస్తులు తీసుకొను కాలపరిమితి కూడ 3-9-62 వరకు పొడిగించడమైనది టెండరు ఫారములు 3-9-62 తదుపరి పొందవచ్చును

(సం) వి సూర్యనారాయణ
సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎన్ ఎస్ కెనాల్స్ సర్కిల్

గుంటూరు-4
14-8-62

తిరుమల-తిరుపతి దేవస్థానములు

టెండరు నోటీసు

30-6-63 నాటికి ఆఖరుకానున్న ప్రస్తుత ఫసలీ సంవత్సరము 1372 నకు శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము హుండీలో చేరిన బంగారు & వెండిని డిపార్టుమెంటు తరఫున కరిగించుటకు మరియు శుద్ధపరుచుటకు యీ క్రింద పంతికము వారనిచే 31-8-62 మరి 4 గంటలకుగాని అంతకు ముందుగాని సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి ఈ ఫసలీ సంవత్సరంలో సుమారు (9000) తులాల కచ్చా బంగారం మరియు (80,000) తులాల కచ్చా వెండి కరిగించి శుద్ధపరచుటకు వుండును టెండరు దారుడు ఎర్నెస్టు మొత్తము తిరుపతి దేవస్థానము వారికి రూ 200 (రెండు వందలరూపాయలు) మనియార్డరు లేక 'టెండరు డిపాజిట్టు' క్రింద టి టి దేవస్థానములు వారి కరెంటు అకౌంటులో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, తిరుపతిలో కట్టి పొందిన చలాను రసీదును, టెండరుతో జతపర్చి పంపవలెను విజయ మొందిన టెండరు దారుడు తిరుపతి తిరుపతి దేవస్థానము ఆఫీసర్ కాళీలో సెక్రటేరియట్ దారకం కర్రబొగ్గు, కోక్, బొగ్గుబుత్తు, శుద్ధపరచే గాజు జాడీలు, పొర్సెలిన్ జాడీలు, తెలుపు పొదరసం, అమోనియా, మెగ్నీషియా పౌడర్, లోహపొడి, లైన్ పౌడర్ వీటి మొదలగు అవసరమైన సామగ్రులు మరియు పరికరాలు స్వంతి (టెండరు దారునిగా ఖర్చులపై తెచ్చుకొని ప్రారంభించవలెను టెండరుదారుడు తమ స్వంతి రేట్లను కిలోగ్రాము ఒకటికి (8 తి తులములు) బంగారము మరియు వెండిని అమ్ము మరియు వీటిని పద్ధతిలో శుద్ధపరుచుటకు [illegible] గా తెలుపవలెను ఎగ్జిక్యూట్ చేయడానికి పనులు పైనను లేదా అన్నింటిని ఎట్ కారణములు చూపకుండా తిరస్కరించుటకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు అధికారము రిజర్వు చేసుకొని వున్నారు టెండరు పరతులు ఉచితముగా దరఖాస్తు చేసి పొందవచ్చును

తిరుపతి,
17-8-62
సి అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

అడ్వాన్సు పొందండి

300 600 శాతం 1200లూ 50వ పైరూ॥1 శాతం 2 వ్యాపారం, రెండు యేండ్లలో తిరిగివెల్లించ నిబంధన పొందండి

SUJATA (Pri) LTD,
Cutab Road DELHI

కావలెను

పేర్కొనగాంచిన భవాని బ్రుష్టుల్లు ఈ బిడ్ మీట్టుకు ఆర్డర్లు తీసుకు కమీషన్ ఏజంట్లు కావలెను వివరాలకు Madhavya Carpet Works Bhavani P O (via) Erode

తెల్లమచ్చల (బొల్లి) వ్యాధికి

ఉచ్చసలవ్యాధులకు మాత్రం వుపయోగించండి ఆయుర్వేదవైద్యరత్న శ్రీ కె ఎస్ పండిత్ పురరత్న పార్థసారథి, Z-148, గ్రెయిన్ బజార్, సిటి మార్కెటు పి బి నెం 11, బెంగళూరుసిటి

పుస్తకములు

How to Speak & write Correctly 240 పేజీలు (ఇంగ్లీషు) రు. 2-50 పోస్టు ద్వారా రు. 3-30 A S. MONEY & Co (A P) 14 SambierSt Madras 1

ఆంధ్ర మహిళా సభ

కుటుంబ నియంత్రణ వైద్యశాల

బరకత్‌పుర, హైదరాబాద్ (ఎ పి)

కుటుంబనియంత్రణవైద్యశాలయందు యీ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి లేడీ డాక్టరు

అర్హతలు: గుర్తింపబడిన యూనివర్సిటీనుండి ఎం బి బి ఎస్ డిగ్రీ (కుటుంబ నియంత్రణ వైద్యశాలలో అనుభవము లేక కుటుంబనియంత్రణ కేంద్రాల్లో శిక్షణ పొందియున్నవారికి ప్రాధాన్యతకలదు)

జీతము స్కేలు: నెలకు రు 338 (అన్ని అలవెన్సులు కలుపుకొని) వయస్సు అర్హతలు అనుభవము బట్టి రాలు

పూర్తి వివరములకు దరఖాస్తులు యీ క్రింది పంతికముదారునికి 31-8-62 లేదీలోగా చేరేట్లు పంపగోరడమైనది

ఈ ఉద్యోగము శాశ్వతికమైనది కానీ ఖాయము చేయబడవచ్చును

ఛైర్మన్,
ఫ్యామిలీ ప్లానింగ్ క్లినిక్ & నర్సింగ్ హోమ్, హైదరాబాద్

కాకినాడ కళాశాల బాల్ బాడ్మింటన్ జట్టు గెలుపు

లయోలా కళాశాల క్రీడోత్సవం వివరాలు

మద్రాసు, ఆగస్టు 20

మద్రాసు లయోలాకళాశాలలో జరగనున్న క్రీడోత్సవంలో నేటి ఉదయం బాల్ బాడ్మింటన్ క్వార్టర్ ఫైనల్సు పోటీ జరుగగా నిగటివి విజేతలు కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజి టీమ్ మద్రాసు పాలిటెక్నిక్ జట్టును సరాసరి గేములలో ఓడించారు

పోట్లు 29-14, 29 2 పాయింట్లు కాకినాడ జట్టులోని సెంటర్ క్రీ సటరాజ్ లెఫ్ట్ ఫ్రంట్ క్రీ మలేశ్వరరావు మిక్కిలి ప్రతిభ ప్రదర్శించారు

ఇంకా ఈ జట్టులో శ్రీయుతులు ఎస్ పి రంగారావు సరోజ్ రాజు (కెప్టెన్, రైట్ బ్యాక్), జాగన్నబాబు (లెఫ్ట్ బ్యాక్), రాజు (రైట్ ఫ్రంట్)

ఆంధ్ర ఆటగాళ్లకు శ్రీయుతులు కె వి ఆర్ ప్రసాద్, గోవిందన్, దక్షిణామూర్తి శిక్షణ నిస్తున్నారు

పెనుగొండలో అంతరజిల్లా పోటీలు

గుడివాడ, ఆగస్టు 18 2వ అంతరజిల్లా బాడ్మింటన్ టోర్నమెంటు అనంతపురం జిల్లా పెనుగొండలో ఆక్టోబరు రెండవ తేదీనుంచి జరుగుతివని, వీటి నుంచే జాతీయ పోటీలకు ఆంధ్ర జట్టు ఎన్నికవుతుందని, రాష్ట్ర పోటీలు కూడా పెనుగొండలోనే జరుగుతివని రాష్ట్రసంఘ కార్యదర్శి శ్రీ వి రామమోహనరావు తెల్పుతున్నారు

సెప్టెంబరు 17 వ తేదీలోగా ఎంట్రీలు క్రింది చిరునామాకు పంపవలెనని కోరారు శ్రీ పి, టి నారాయణాచారి, కార్యదర్శి, జిల్లా బాల్ బాడ్మింటన్ సంఘం, పెనుగొండ

స్టాండ్ టైలు: జేపీ దాస్ ఎస్ కాసత్ - విజయవాడ, కె శ్రీనివాసరావు - రాజమండ్రి

ఆంధ్ర లయోలా కళాశాల వ్యాయామ విద్యాశాఖాధికారి శ్రీ సూర్యప్రకాశరావు మేనేజరుగా జట్టు వెంట వెడతారు

నెల్లూరు లోకి క్రికెట్ పోటీ

యునైటెడ్ క్లబ్ గెలుపు

నెలూరు, ఆగస్టు 19

నేడు వి ఆర్ కాలేజి మైదానంలో జరిగిన క్రికెట్ పోటీలో 20 పరుగుల తేడాతో వి ఆర్ కాలేజి జట్టును నెల్లూరు యునైటెడ్ క్రికెట్ జట్టు ఓడించింది

స్కోరు వివరములు

ఎస్ యూ సి కి 9 వికెట్లకు నష్టానికి 146 పరుగులు "డిక్లేర్" కుమార్ 1, శంకర్ 45, ప్రభాకర్ 4 రమణ 0, మహేష్ 6, చంద్రమౌళి 2, పాయిసాదీ 0 (అవుట్ కాలేదు) బుల్లయ్య 0, సి ఎల్ ఎన్ 6, ఎల్ పి రెడ్డి 68, ఎక్స్ట్రాలు 14 (సత్యనారాయణ రెండు వికెట్లు, గోపాలరెడ్డి 2 వికెట్లు, పురుషోత్తం 1 వికెట్టు)

వి ఆర్ సి జట్టు: 126 పరుగులకు అవుట్ అయ్యారు హజమతుల్లా 49 పురుషోత్తం 10 సత్యనారాయణ 0, రహీం 8, నాగరాజు 9, వరప్రసాదరెడ్డి 2, వెంకటరమణారెడ్డి 6 శేఖర్ 0, గోపాలరెడ్డి 4, (అవుట్ కాలేదు) ఎక్స్ట్రాలు 30 (శంకర్ 5 వికెట్లు రమణ 2 వికెట్లు, ప్రభాకరరెడ్డి 2 వికెట్లు)

శ్రీ లంకకు ఆంధ్ర టేబుల్ టెన్నిస్ టీమ్

మురళి నాయకత్వం

విజయవాడ, ఆగస్టు 19 శ్రీలంకలో జరగనున్న అంతర్విశ్వ విద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీలలో ఆంధ్ర విశ్వ విద్యాలయం తరఫున పాల్గొనేందుకు క్రిందిజట్టు ఎన్నికయింది

మురళీసుందరం (కెప్టెన్), మెడికల్ కాలేజి గుంటూరు

జి యస్ వీరభద్రరావు, హిందూ కాలేజి, గుంటూరు

వి రామారావు, ఆంధ్ర యూనివర్శిటీ కాలేజీలు, వాల్తేరు

సి గోపాలకృష్ణారావు, అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల

అమలాపురం కళాశాలకు అనుబంధత తొలగింపు

విశ్వవిద్యాలయం నోటీసు: విద్యార్థుల సమ్మె: తరగతులకు గైర్‌హాజర్

(స్వకీయ విలేఖరి)

అమలాపురం, ఆగస్టు 19 పాలిక ఎస్ కె బి ఆర్ కళాశాలకు విశ్వవిద్యాలయ అనుబంధతను తొలగిస్తూ విశ్వవిద్యాలయంవారు నోటీసు యిచ్చిన ఎలితంగా ఏర్పడిన ప్రస్తుత పరిస్థితికి సంబంధించి విషయాలను తెలుపవలసిందిగా కళాశాల విద్యార్థులు కళాశాల పాలకవర్గాన్ని కోరగా విద్యార్థులు నిన్న ఉదయంనుండి తమ తమ తరగతులకు హాజరుకావడం లేదు

పాలకవర్గ అధ్యక్షుడు డా॥ మంతా సుబ్బారావు, కాలేజికి విరాళమిచ్చిన ప్రధానదాత శ్రీ కె బి బి రామర్సీ తమ అభిప్రాయాలను విద్యార్థులకు విశదపరచారు కాలేజి అడిటోరియంలో శ్రీ పడింపల్లి రామభద్రరాజా, శ్రీ ఎస్ ఎ రామచంద్రమూర్తి విద్యార్థులను ద్దేశించి ఉపన్యసించారు తరువాత విద్యార్థి సమితి అధ్యక్షుడు శ్రీ పి కె రావు, కార్యదర్శి శ్రీ వి రామచంద్రుడు గార్లు విశ్వవిద్యాలయం చేసిన పొరపాటేలాగుందు యీ నోటీసునువుంచి కళాశాల యాజమాన్యంవారి సమాధానాన్ని యీ నెల 21 వ తేదీలోపల పంపవలసిందిగా యూనివర్శిటీ కళాశాల కమిటి కార్యదర్శిని కోరిందికూడా

విశ్వవిద్యాలయం నిర్ణయించిన పద్ధతిని కాదని శ్రీ రామ మేళం ను ప్రిన్సిపాల్‌గా నియమించడం, పాలకవర్గ సభ్యుల్లో ముగ్గురిత్వము, విశ్వవిద్యాలయ విరాళాలసంఘంవారిచ్చిన గ్రాంటుల వినియోగం విషయంలో ఆర్థిక సంబంధమైన అక్రమాలు, కాలేజికమిటి ఖాతా బాధారణవిధి ఖాతాలను విలీనం చెయ్యడం, కాలేజి పాలనా నిర్వహణ దిగజారిపోవడం, ప్రిన్సిపాల్ తిరిగి పాలకవర్గ సభ్యులు కోరులో దావాలు వేయడం జూన్ 28 వ తేదీన కుదుర్చుకున్న ఒప్పందం అనులు విషయంలో అభిప్రాయ భేదాలు ఏర్పడటం, పి యు సి, బి ఎస్ సి తరగతిలో యూనివర్శిటీ నిరాయించిన సంఖ్యకంటే తక్కువమంది విద్యార్థులను ప్రిన్సిపాల్ చేర్చుకోవడం-మొదలైనవి విశ్వవిద్యాలయం స్థానికకళాశాలకు పైచిలంగా నోటీసు యివ్వడానికి కారణాలని తెలుస్తున్నది

చూచేందుకు తీసుకోదగు చర్యలను గూర్చి చర్చించేందుకు చాలమంది విద్యార్థులు యీ సమావేశంలో పాల్గొన్నారు శ్రీయుతులు చాగంటి అచ్యుతలింగం, ఎ పేరిశాస్త్రి, హరిహరస్వామి భీమశంకరం, సత్యనారాయణ, సుబ్రహ్మణ్యంగారు ఉపన్యసించారు పాలకవర్గం సభ్యులు రాజీనామా చేయాలని, కళాశాల యాజమాన్యాన్ని విశ్వవిద్యాలయానికి అప్పగించాలని కోరుతు ఎనిమిదిం తీర్మానించింది శ్రీ భీమశంకరం వందన సమర్పణచేశారు

వచ్చే విద్యాసంవత్సరంనుండి కళాశాలకు విశ్వవిద్యాలయ అనుబంధతను తొలగించవలసిందిగా యూనివర్శిటి సెనేటుకు సిండికేట్ నందుకు విజ్ఞప్తి చేయరాదో సంజాయిషి యివ్వవలసిందిగా కోరుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎస్ కె బి ఆర్ కళాశాల అధికారులకు నోటీసు జారీచేసింది కళాశాల పాలకమండలి, కమిటి సర్వసభ్య సమావేశాలమందు యీ నోటీసునువుంచి కళాశాల యాజమాన్యంవారి సమాధానాన్ని యీ నెల 21 వ తేదీలోపల పంపవలసిందిగా యూనివర్శిటి కళాశాల కమిటి కార్యదర్శిని కోరిందికూడా

విశ్వవిద్యాలయం నిర్ణయించిన పద్ధతిని కాదని శ్రీ రామ మేళం ను ప్రిన్సిపాల్‌గా నియమించడం, పాలకవర్గ సభ్యుల్లో ముగ్గురిత్వము, విశ్వవిద్యాలయ విరాళాలసంఘంవారిచ్చిన గ్రాంటుల వినియోగం విషయంలో ఆర్థిక సంబంధమైన అక్రమాలు, కాలేజికమిటి ఖాతా బాధారణవిధి ఖాతాలను విలీనం చెయ్యడం, కాలేజి పాలనా నిర్వహణ దిగజారిపోవడం, ప్రిన్సిపాల్ తిరిగి పాలకవర్గ సభ్యులు కోరులో దావాలు వేయడం జూన్ 28 వ తేదీన కుదుర్చుకున్న ఒప్పందం అనులు విషయంలో అభిప్రాయ భేదాలు ఏర్పడటం, పి యు సి, బి ఎస్ సి తరగతిలో యూనివర్శిటి నిరాయించిన సంఖ్యకంటే తక్కువమంది విద్యార్థులను ప్రిన్సిపాల్ చేర్చుకోవడం-మొదలైనవి విశ్వవిద్యాలయం స్థానికకళాశాలకు పైచిలంగా నోటీసు యివ్వడానికి కారణాలని తెలుస్తున్నది

విదేశాలకు మండి చక్కెర ఎగుమతి

లండన్ వెలసుబట్టి ఆయాదేశాల రవాణా

న్యూఢిల్లీ, ఆగస్టు 16 2 లక్షల టన్నుల మండిచక్కెరను ఆస్ట్రేలియా, పశ్చిమ యూరప్, జపాన్, కొరియా, ఆఫ్రికా దేశాలకు ఎగుమతిచేయ పంపల్చిందామని అంతర్జాతీయ వాణిజ్య శాఖామంత్రి శ్రీ మనుభాయి షా నేడు రాజ్యసభలో శ్రీ బాబూభాయి షినాయ్‌కి తెలియజేశారు

భారతదేశంలోని 25 ఫాక్టరీలు ఎగుమతికి మండిచక్కెరను సరఫరా చేయడానికి ముందుకు వచ్చాయని మూలాల పంపదారాలంటే ఉత్పత్తివ్యయం దీనికి తక్కువేనని చెప్పారు

ఈ మండిచక్కెర పాల లండన్‌లో దైనందిన ధర సుబట్టి వుంటుందని శ్రీ షా వెల డించారు

రాజస్థాన్‌లో మరో వ్యవసాయ క్షేత్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 19 రాజస్థాన్‌లో సూరత్ గఢ్ క్షేత్రం సమీపాన జైశ్వార్ ప్రాంతంలో యంత్రాల సహాయంతో సాగు కాగల మరో క్షేత్రాన్ని నెలకొల్పాలని భారతప్రభుత్వం నిశ్చయించింది శ్రీ కె ఆర్ దామ్లే సంఘం సిఫార్సు కనుగుణంగా ఈ నిర్ణయం చేసింది సూరత్ గఢ్ పంథాలో పేర్కొన్న క్షేత్రాలు దేశంలో నెలకొల్పడం గురించి ఈ సంఘం పరిశీలిస్తున్నది

నెల్లూరు పెట్టి తాలూకాల్లో పంటలస్థితి అధ్యాన్నం

మంత్రి శ్రీ ఎ. సి. ప్రకటన మహమ్మదాపురంలో దొడ్ల సుబ్బారెడ్డి పాఠశాల భవన ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

నెలూరు, ఆగస్టు 19 నెల్లూరుకు 30 మైళ్ళ దూరంలోవున్న మహమ్మదాపురంలో దొడా శేషారెడ్డి జిల్లా పరిషత్తు హయ్యర్ సెకండరీ పాఠశాల భవనానికి కేంద్ర సమాచార మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు దొడ్ల శేషరమ్మ పేరుకబడిన తరగతుల విద్యార్థిని పతి గృహానికి ఆర్థికమంత్రి శ్రీ కె సుబ్రహ్మణ్యంరెడ్డి శంకుస్థాపన చేశారు పలికిన మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి సభకు అధ్యక్షత వహించారు

శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారు తమ తండ్రి పేరిట రెండు లక్షల వ్యయంతో ఈ సెకండరీ పాఠశాల భవనం కట్టించారు ఈ ఉత్సవ నిమిత్తం విచ్చేసిన ముగ్గురు మంత్రులకు గ్రామ పౌరులలో ఘనమైన స్వాగతమిచ్చారు బ్యాండ వాయిద్యాలతో బాణా సంచాతో ఊరేగింపుగా తీసుకువచ్చారు

కేంద్రమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు జాతీయ పతాకవందనం చేశారు హెడ్ మాస్టరు శ్రీ ఆర్ హనుమంతరావు వారివెంట వున్నారు పాఠశాల భాగోతులు క్రమశిక్షణగల, విద్యా పాన్ని మంత్రి ప్రశంసించారు చేదపతవంతి, వెంకటేశ్వరుని పూజతో పాఠశాలప్రవేశ ఉత్సవం జరిగింది ఈ ఉత్సవానికి కొన్ని వేలమంది వచ్చారు

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ వల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ప్రారంభోత్సవ చేస్తూ జిల్లాలో బాగా పరాలు లేవని, మెట్టప్రాంతాల కూలీలు పనుల కోసం నాగార్జున సాగర్ వగైరా ప్రాంతాలకు వలస పోతున్నారని, ప్రభుత్వం వెంటనే కరువుపనులు ప్రారంభించాలని కోరారు మెట్ట తాలూకాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించి, మైపర్ ఇరిగేషన్ పథకాలను ప్రారంభించాలన్నారు

సభాధ్యక్షులు శ్రీ ఎ సి సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంవారు తీసుకొనటట్టుగా శ్రీ గోపాలరెడ్డిగారు కృషి చేయాలని కోరారు శ్రీ దొడా పోడరుల దాతృత్వాన్ని పొగిడి త్వరలో కళాశాల కాలవలని ఆశీర్వదించారు

నెల్లూరు జిల్లాలో కోవూరు నెలూరు మినహా మిగిలిన పదకొండు తాలూకాలు కాయలసీమకంటే అధ్వాన్నముగా వున్నవని ఉదయగిరి తాలూకాలో వెలిగొండ ప్రాజెక్టు పరిస్థితి ఘోరంగా వుందని త్వరలోనే అటవీశాఖామంత్రి ఈ ప్రాంతంలో పర్యటించనున్నారని చెప్పారు పైనరి ఇరిగేషనులకు కేంద్రం ఇరవై కోటు కేటాయించారని చిన్నపనులు వెంటనే ప్రారంభించాలని మంచి కంట్రాక్టర్లతో త్వరితగతిని అభివృద్ధి పాధించాలని జిల్లా పరిషత్తువారిని కోరారు ప్రజలు పన్నులు కెల్లించాలని, లేకపోతే అభివృద్ధికి గ్రాంటు మంజూరు చేయడం అసంభవమని అన్నారు

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ శ్రీ దొడా వారి ఔదార్యాన్ని ప్రశంసించారు వెనుకబడివున్న వారికి సర్వవిధాలా సాయం చేసి, అభివృద్ధిలోకి తెచ్చి, వారు స్వకీయ మీద ఆధారపడేటట్లు చేయాలని, నెల్లూరు గారు కోరుతున్న పోలిజం ఇదేనని చెప్పారు గోకంలో అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ కలిసి కొలదిపోయం చేయాలన్నారు కొత్త భూమిపిస్తులు గురించి ప్రస్తావిస్తూ వ్యాపారపుపంటల మీద పన్ను, సర్చార్జీలు తొలగించి అసలు పన్నును మాత్రమే రెట్టింపు చేశామని, దీనిలో ప్రమాదం లేదని అన్నారు ప్రణాళికకు అందులోను ద్యుచ్ఛక్తి నీటిపారుదల పథకాలకు చేసే ఖర్చులు కొంతభాగం మాత్రమే కిస్తు రూపంలో కోరుతున్నామన్నారు ఈతరంవారు కష్టపడితే ముందుతరాల వారు సుఖపడగలరు కనక భూమిపిస్తు భారాన్ని సంతోషంతో భరించాలని విజ్ఞప్తి చేశారు. ధనవంతులమంటూ కూడా విరివిగా పన్నులవసూలు జరుగుతున్నదన్నారు

మంత్రి శ్రీ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ శ్రీ దొడ్ల సుబ్బారెడ్డవంటి దీక్షాపరులు లభించడంవల్లనే ఇలాంటి కార్యక్రమాలు జయప్రదం కానవన్నారు కావలిలో కూడా శ్రీ దొడ్లా రామచంద్రారెడ్డిగారి ఉత్సాహంవల్ల కావలికాలేజి ఏర్పడిందన్నారు అయితే వ్యూహ ముందుతరానందునే కావలికంటే ఎక్కువ కష్టపడితే మైనవికమైన గూడూరులో కళాశాల ఇంతవరకు ఏర్పడలేదన్నారు దేశంలో పౌరకార్యాలపట్ల కోరిక పెరుగుతున్నదని ప్రభుత్వంకూడా ప్రణాళికద్వారా ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రయత్నిస్తున్నదన్నారు పత్రికలు చదవడం, రేడియోలు వినడంకూడా పూర్వం కంటె పెరిగిందని, ఇది అభివృద్ధికి సూచన అని అన్నారు

ఈ సందర్భంలో నెల్లూరుజిల్లా పరిషత్తువారు రెండు ఎడ్ల జతలను బీద హరిజనులు ఇదరికి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారిద్వారా బహూకరించారు సినియర్ టి మనులు వింధ్య సంధ్యల నృత్యపదర్శనాల ఆనందిరం అన్నదానం జరిగింది హెడ్ మాస్టరు శ్రీ హనుమంతరావు వందన సమర్పణ చేశారు

ముఖ్యమైన ధరలు

హైదరాబాద్

హైదరాబాద్ ఆగస్టు 20

శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

1	వన్నబియ్యం	63/80
2	దొడు బియ్యం	51/54
3	ఆక్కులబియ్యం	56,50/60
4	నంబరు 19 బియ్యం	54/60
5	గొట్టబియ్యం	47/48
6	నం 24 బియ్యం	67/68
7	ఎస్ కె కె బియ్యం	64/65
8	కుసుమ బియ్యం	60/61
9	కె. 12 బియ్యం	63 50/64 50
10	ఛత్రి శోగాలు బియ్యం	61 00
11	తెల్ల జొన్నలు	46/53
12	చాప్తి జొన్నలు	38/44
13	పచ్చ జొన్నలు	40/42
14	పసుపు	165/185
15	కందులు	57/61
16	ఎర్ర కందులు	50/56
17	పెసలు	42/46
18	మినుములు	75/81
19	శనగలు	
20	శనగలు	47/51
21	ఉలవలు	31/32
22	బెల్లము	60/75
23	మిర్చి	170/230
24	చింతపండు	68/105
25	ఉలిగడ్డ	15/22
26	గోధుమలు	63/70
27	ఎర్ర గోధుమలు	48/50
28	కుక్క గోధుమలు	61/62
29	కుసుమలు	62/66
30	నువ్వులు	95/115
31	ఇరాతి పలుకు చిన్నవి	73/83
32	ఇరాతి పప్పు పెద్దది	105/106
33	ఆముదాలు	60/62 50
34	పత్తి గింజలు	[illegible]/38
35	మామిడి	19 00
36	పెద్ద కందిపప్పు	80/82
37	చిన్న కందిపప్పు	73/76
38	పెసరపప్పు	113/115
39	శనగ పప్పు	64/65
40	పీర శనగ పప్పు	54/69
41	మినుపప్పు	66/73 50
42	అంక పప్పు	51/54
43	ధనియాలు	57/62
44	ఇలాకాయ	

ఒంగోలు మార్కెట్

హైదరాబాద్ ఆగస్టు 20 పముద్రాల రామయ్యగారి చంద్రయ్య వండి బంగారం వర్తకులు సిద్ధి యూంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890

1	బంగారం	127 50
2	ఆలోక చీపుల	127 75
3	నవరత్నం	98 00
4	వండి 100 తులాలు	215 00
5	వండి చిల్లర తులం	2 22

తాడేపల్లిగూడెం మార్కెట్

తాడేపల్లిగూడెం, ఆగస్టు 20:

స్థానికంగా నేటి ధాన్యాంధరలు ఇవి:

76 కిలోగ్రాములు

కిచిలీ పొంబాలు	రు.	33 50
దాళ్వా కిచిలీ		26 50
అక్కుల్లు		28-50
సన్నకృష్ణ కౌటుకలు		30 50
నల్లారు (దాళ్వా)		22 25
గరికెలు		25-75
బంగారుతీగలు		30 00

పచ్చిబియ్యం ఎరుమతి ధరలు:

సంచీతో సహా 74 కిలోగ్రాములు

అక్కుల్లు	రు	44 00
సన్నకృష్ణ కౌటుకలు		49 00
బంగారు తీగలు		49-00

ఉప్పుడుబియ్యం

అక్కుల్లు		42 50
గరికెలు		42-25
నల్లారు (దాళ్వా)		37-50

(స్వ వి)

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7: మ: 1-50 సా: 7
ఆంగ్లంలో వార్తలు: ఉ: 8 మ: 1-30 సా: 6: రా: 9]

బుధవారం, ఆగస్టు 22

హైదరాబాద్ (ఎ)

(405 4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6 35 భక్తి రంజని కృష్ణ లీలా తరంగిణి 6-55 కార్యక్రమ వివరణ 7 15 సంగీత శిక్షణ 7-30 లాలి గుడి జయరావు 5 నిముషాలు 8-15 హిందీ వార్తలు 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ

మ॥ 11 40 ఉన్నతపాఠశాలలకు ప్రసంగం 12 10 ఉన్నతి పాఠశాలలకు ఉర్దూ 12 30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1 00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము 1-30 డి విలూస్కరి ఖయాల్ 2 00 విజిలె 2 10 ఉ వా 2-20 విజిలె

సా॥ 6 00 సాయిక ప్రకటనలు 6 05 ప్రాం వా 6 15 కన్నడ శ్రోతలకు 7-15 అజాన్ ప్రదాన్ (హిందీ) ప్రసంగము 7-30 శ్రోతలకోరికపాటలు 8-00 పెదకపోయిన తీగ నాటక 8 30 ఆంధ్రకథ ప్రసంగం 8 40 రాగరంజని, హిందూస్థాని 8 55 నేడు పాఠ మెంటులో 9 15 ఉ వా 9 30 న్యూఢిల్లీ నుండి రిలే 9 45 సంగీత ప్రత్యేక కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే) 11-15 ప్రసార సమాప్తి

హైదరాబాద్ (బి)

(60 12 మీటర్లు)

ఉ॥ 6 30 ఎ బలె

(49 02 మీటర్లు)

8 00 ఎ బలె

(42 02 మీటర్లు)

మ॥ 11 40 ఎ బలె 12 10 బి సరస్వతి వీణ 12-30 ఎ బలె వాతావరణ సూచన 2 00 ఎస్ ఎస్ శ్రీనివాసన్ వేణువు

(60 12 మీటర్లు)

సా॥ 6-00 ఎ బలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 ఎ బలె 9-15 భక్తి సంగీతం 9 30 ఎ బలె 11-15 ప్రసారసమాప్తి

విజయవాడ

(357 1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయ 6 35 భక్తి రంజని (హైదరాబాద్ నుండిరిలే) 6-55 ప్రసార తిరంగిణి 7 15 సంగీతశిక్షణ 7 30 హైదరాబాద్ బలె 8-15 హిం వా

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 ఉన్నతి పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12-10 వాద్యసంగీతం 12 30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజము (హైదరాబాద్ నుండి రిలే) 1 30 మణిమాల ఇతిర ప్రాంతి సంగీతం 2 00 వాతావరణ సూచన

సా॥ ప్రాంతిక ప్రకటనలు 6 05 ప్రాం వా 6-15 గ్రామస్థుల కార్యక్రమము మారికి భాగ్యలక్ష్మి పం 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 బొమ్మరిల్లు పాటలు 7-40 విరి మసంగీతం 7 45 లలితసంగీతం 8-00 జాతీక (హైదరాబాద్ నుండి రిలే) 8 30 ఎ ఐ ఆర్ వాద్యబృందం 9-15 లలిత సంగీతం ఆర్ బాలసరస్వతి 9-30 ఢిల్లీ నుండి రిలే 9 45 ఢిల్లీ నుండి రిలే 11 45 ప్రసారసమాప్తి

మద్రాస్ (ఎ)

(416 7 మీటర్లు)

ఉ॥ 6 45 మంగళగానం 6-50 తుది ప్పాడిల్ గల్ 7-00 వాద్య సంగీతం 7-10 నాటి కార్యక్రమ వివరణ 7-15 త వా 7-30 కె ఎస్ నారాయణస్వామి వీణ 8-00 మధురగీతం

మ॥ 12 30 మధ్యమిక పాఠశాలలకు 1 00 పెద్దలకు స్త్రీలకు (తిరుచ్చినుండి రిలే) 1-30 గానమంజరి 1 40 హిం వా 1-50 వాతావరణ సూచన 2-00 త వా 2-10 ఉన్నతి పాఠశాలలకు

సా॥ 5-30 ఎ ముత్తయ్య: వీణ 6-05 ప్రాంతీయ శెయిదిగల్ 6 15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7 15 త వా 7 30 వైద్య శాఖాభివృద్ధి (తమిళం) ప్రసంగము 7-45 వేణు యల్ అమృదం సంగీత రూపకము (తిరుచ్చినుండి రిలే) 8 00 రుక్మిణీ కల్యాణం సంగీత రూపకము 9-00 చిదంబరం ఎస్ రాజారామన్ 9 30 త్యాగయ్య పదాలు: టి బృందం, టి ముక్త 9 45 సంగీత ప్రత్యేక కార్యక్రమము (ఢిల్లీ నుండిరిలే) 11 15 ప్రసారసమాప్తి

మద్రాసు (బి)

(211 6, 60 98 మీటర్లు)

ఉ॥ 6 45 ఎ



పంపిణీ ఇండియా ఆఫీసు: 5/149 బ్రాడ్వే మద్రాసు 1

పాకిస్థాన్ రాయబారికి ప్రమాదం

5 సార్లు కారు పలటీ

ఢిల్లీ, ఆగస్టు 19 పశ్చిమ ఆఫ్రికాలోని పాకిస్థాన్ రాయబారి శ్రీ షుయ్యద్ హైదర్ భార్య ముగ్గురు కుమారులు కాన్సెరా నుండి బ్రిస్బేన్‌కు కారు పై ప్రయాణమై వెళ్లారు. మాదాకి లోయ వద్ద కారు నడ్డికి సుమారుగా 800 మైళ్ళ దూరంలోవున్న సిడ్నీ ఎయిర్‌పోర్టులో 5 సార్లు పల్టీకొట్టింది.

ప్రమాదంలో వారి 5 ఏళ్ళ కొడుకు అమీర్ కారు టాపునుండి అవతలకు విసిరివేయబడినందువల్ల వారికి గాయాలు తగిలాయి.

శ్రీ హైదర్, భార్య తీయేలా మరో ఇద్దరు కుమారులు టాక్సి (8½ ఏళ్ళు), ఖిజీర్ (11½ ఏళ్ళు) లను సిడ్నీ ఎయిర్‌పోర్టులోని కొంకి ఆస్పత్రిలో పరీక్షల నిమిత్తం చేర్చారు.

రైలు ప్రమాదాలపై రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 19

రైలు ప్రమాదాలపై ఆగస్టు 21 న రాజ్యసభలో చర్చ జరుగుతుంది.

తృతీయ ప్రణాళికలో ఇంతవరకు జరిగిన అభివృద్ధిని పరిశీలించి, తమ వ్యంగ్యపు విజయ వంతంగా అమలు జరిగేందుకు తగు సూచనలు చేయడానికి ప్రణాళికా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనిపై ఈ సెలవుల్లో చర్చ జరుగుతుంది.

మాస్టర్ తారాసింగ్ ఆయన ప్రధాన సలహాదారు హర్నామ్ సింగ్

సంత్ ఫతేసింగ్, ఆయన ప్రధాన సలహాదారు లక్ష్మణ్ సింగ్‌గిల్

అకాలిదళం చీలిపోయి ఏర్పాటైన ఈ రెండు వర్గాలు, అమృతసర్ స్వర్ణదేవాలయంలో పోటీసమావేశాలకు ఉద్యమించడం శాంతిభద్రతలకు ముప్పు రాకుండా నివారించేందుకు ఈ నాయకులను, వారి అనుచరులతో సహా ప్రభుత్వం అరెస్టుచేసింది

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీషియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీషియాకు మెగ్నీషియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి ఎ మెగ్నీషియా మాగ్మా యూ ఎస్ పి క్రీం ఆఫ్ మెగ్నీషియా బి పి మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు. దానికి ఏ పేరు పెట్టినా అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మాకోపియాలో విధించిన కఠిన సూత్రాలను ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది. వ్యాపార సరళికొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీషియాను అమ్మినప్పటికీ ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుటగాని హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయువారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది.

కాని వారుకిదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామము నకు ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వారుకదారునికి వలసిన హామీ విస్తుంది. అందు వలననే లెక్కకు మిక్కుటమగు వారుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీషియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మాకోపియాలోని సూత్రాల ప్రమాణాలచే తయారుచేయబడి ఉత్పత్తివిధానంలో ప్రతిపెట్టు పద్ధ దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి స్వచ్ఛతలోను పని తనములోను సంపూర్ణ దోషరహితముగ మండుటయేకాక, అన్నిటి కన్న ఖచ్చితమగు, తదితర MandH ఫార్మాస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీని నంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్ ప్రైవేట్ లిమిటెడ్,
మర్చెంటైల్ బిల్డింగ్స్,
లాల్ బజారు కలకత్తా 1



కిర్లోస్కర్ చెరుకు గానుగలు అతిస్వల్ప ఖర్చుతో అత్యధికంగా రసమును తీయుటకు తదితర గానుగల కంటె ఎక్కువ పొదుపైనవి నమ్మకమైనవి వేగమైనవి. రోలర్లు, గేర్లు బేరింగులు మొదలైనట్టి ముఖ్యభాగము లన్నియు సంవత్సరాల కొలదీ నిరాటంకంగా ఎనిచేయునట్లు ఎన్నికైన ఉక్కు, పోత ఇనుము ఏరింగి లోహములతో తయారు చేయబడినవి
ఇవి 5 10 15 గుర్రాల ఎవర్ సైజులలోను పశువులచేత లాగబడునట్టి రకములు 2 4,6 ఎద్ద సైజులలోను నిర్మించబడినవి
కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్ (సౌత్ సతారా జిల్లా)

అధిక ధరలకు తీవ్ర నిరసన

కమ్యూనిస్టుపార్టీ ప్రచారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20 బోత్‌పురాలో ఆంధ్ర యువతీమండలి సమీపాన గల మైదానంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ ఎమ్ ఎస్ నంబూద్రిపాద్ ప్రసంగిస్తూ నిత్యజీవితావసరవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నందుకు, కాంగ్రెస్ ప్రభుత్వాల పన్నులభారం పెరిగిపోతున్నందుకు తమపార్టీ దేశవ్యాప్తంగా నిరసోద్యమం జరుపనున్నట్లు వెల్లడించారు.

సభకు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు.

కమ్యూనిస్టుపార్టీలో చీలికలు గురించి పత్రికలు, వ్యక్తులు చేసిన ఊహాగానం గురించి శ్రీ నంబూద్రిపాద్ ప్రస్తావించి వివిధ సమస్యలపై చర్చించు కొనడంలో తమ పార్టీ వ్యక్తులకే ఎక్కువ స్వాతంత్ర్యం వున్నదని, కాంగ్రెస్‌లోలాగా పిడికెడు గింజలకు, పదవులకు కుమ్ములాటలేదని అన్నారు.

సోవియెట్ రష్యాలో విప్లవానంతరం ప్రజలు తాము సాధించదలచుకొన్నవన్నీ సాధించుకొన్నారంటూ ఇతర కాలపరిస్థితులకు భిన్నతకు ఎగస్థితులకు భేదం వున్నమాట నిజమేనా? సామ్యవాద ఎదుజబ్బాపలా సోవియెట్ ప్రజల అనభిజ్ఞతను దృష్టిలో పెట్టుకొనడం అవసరమన్నారు. భారతి ఆర్థికాభివృద్ధి జరుగుతున్నదని సోవియెట్ సహాయ ధాయాలు కావలసిన్నవని చెప్పారు.

కాంగో సమస్య

హైదరాబాద్ ఆగస్టు 19 కాంగో నాయకుడు శ్రీ గిజెంగాను కాపాడేందుకు వెంటనే సమర్థవంతమైన చర్య తీసుకోవలసిన అగత్యాన్ని కాంగో ప్రభుత్వానికి బెల్జియం జ్ఞానమితిత్వ కార్యదర్శి శ్రీ థాంట్ వెంటనే తెలుపవలసిందని భారతప్రధాని శ్రీ నెహ్రూను కోరతూ కమ్యూనిస్టు పార్టీ జాతీయమండలి తీర్మానించింది. ఆయన నిరాహారదీక్ష బూనడం తమను అమితంగా కలవరపరచుచున్నదని పేర్కొన్నది. ఆయన విడుదలకు కృషి చెయ్యవలసిందని శ్రీ థాంట్‌ను కోరింది.

కృష్ణా డెల్టాలో వరికి తెల్లతంకి తెగులు

విమానంద్వారా 20 వేల ఎకరాల్లో మందు చల్లాలని నిర్ణయం కలెక్టరు వెల్లడి

ఎకరాకు రు 5 జిల్లా రైతులు భరించాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, ఆగస్టు 20:

కృష్ణాజిల్లాలోని డెల్టాప్రాంతంలో వరిపంటకు పంటసమయంలో తెల్లతంకివ్యాధి సోకే ప్రమాదం వున్నదని కనుగొన్నందున వచ్చేనెలలో వరిపంటపై విమానంద్వారా మందు చల్లించేఏర్పాట్లు జరిగినట్లు కృష్ణా జిల్లాకలెక్టరు శ్రీ కరీం నేడిక్కడ తెల్పారు.

ఈ మందు చల్లటానికి ఎకరానికి రు 10 లు ఖర్చు కాగలదని, దీనిలో సగం రైతు భరించాలని, మిగిలిన సగం ఖర్చులో జిల్లాపరిషత్, పంచాయతీ మిత్రి సగం భరిస్తాయని కలెక్టరు చెప్పారు.

మందు చల్లటానికి కృష్ణాజిల్లాలో 20 వేల ఎకరాల వరిపొలాలున్నవి. ఎంచుకున్నట్లు కూడా కలెక్టరు చెప్పారు.

మందు చల్లటానికి అయ్యే ఖర్చులో తన వాటా రు 50 వేలు భరించడానికి ఈ నెలలో జిల్లాపరిషత్ రెండవ స్థాయీ సంఘం తీర్మానించింది. వచ్చే నెల రెండవ మూడు వారాల్లో మందు చల్లకం ప్రారంభమవుతుంది.

కలెక్టరు మరో ప్రశ్నకు సమాధానమిస్తూ, పల్లం మెరకపంటలకు జిల్లా మొత్తంలో కొంత నీరు వున్నదని అయితే వర్షాలు ఆలస్యంగా రావడంవల్ల అవకాశాలు ప్రస్తుతానికి కార్యక్రమం ఆలస్యమైందని అన్నారు.

గుడివాడ వల్లూరులో ఆదర్శ పశుపోషణ కేంద్రానికి కలెక్టరు శ్రీ కరీం యిటీవల ప్రారంభోత్సవం జరిపారు. ఈ కేంద్రంలో రు 60 వేల ఖర్చుతో 8 షెడ్డును నిర్మించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాటాడుతూ కృష్ణాజిల్లాలో జనాభా 21 లక్షలని పశువులు 10 క్షరల లక్షలున్నాయని, పశుసంపద యిక్కడ ఎక్కువగా వున్నందున వాటి పోషణకు రైతులు శ్రద్ధ వహించాలన్నారు. భూములు ఖరీదే అయినా పశువులకు బీళ్ళు గా కొంత భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేంద్రం ఖర్చు గ్రామస్థులే భరించారు.

పశ్చిమ ఇరియన్‌కు స్వీడిష్ అధికారాలు

హేగ్, ఆగస్టు 19 పశ్చిమ ఇరియన్‌లో యుద్ధవిరమణ పరికిలక సంఘంలో పనిచేసేందుకై ఆరుగురు స్వీడిష్ ఆఫీసర్లను పంపుతున్నట్టు సైనిక కార్యాలయం ప్రకటించింది.

ప్రస్తుతం వీరిలో వలంటరు కాంగోలోను, ఇద్దరు గాజాలోను సమితి దళంలో పనిచేస్తున్నారు.

జీవితంలో డబ్బు విలువ నెహ్రూ అభిప్రాయం

బొంబాయి, ఆగస్టు 19 జీవితంలో డబ్బు అనేది ముఖ్యమైనది కాదని, అది చాలా హానికరమైనదని ప్రధాని శ్రీ నెహ్రూ అభిప్రాయం. ఇంజనీరింగు కళాశాలకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు.

"డబ్బంటే నాకు చాలా గౌరవం. మాకు డబ్బు అవసరమే. కాని దాన్ని పూజించడం అనవసరం. ఎంతో తక్కువగా దాన్ని ఆరాధిస్తే అంత మంచిది." అనే పరికి అంతా పగలబడి నవ్వారు.

"పారిశ్రామికీకరణకు డబ్బు చాలా ప్రయోజనకరమే. కాని దానికి ద్వితీయస్థానం మాత్రమే వున్నది. ఆధునిక శాస్త్రసాంకేతిక విజ్ఞానాలలో శిక్షణపొంది యంత్రాలు తయారుచేసే వాటిని నడిపేవారు డబ్బుకంటె చాలా ముఖ్యులు."

"మనదేశానికి తప్పనిసరి అయినటువంటి శాస్త్రీయ అభివృద్ధి - పారిశ్రామికీకరణ, ఆధ్యాత్మికత పునాదులపై నిర్మింపబడుతాయి."

అస్సాంలో బ్రహ్మపుత్ర, ఉపనదుల పొంగు

రవాణా స్తంభన. బీహారులో వరదల ఉధృతం: 66 వేల ఎకరాలు నష్టం

గౌహతి, ఆగస్టు 19 బ్రహ్మపుత్ర వరదనీరు ధింగ్, పకారియా, యోజా ప్రాంతాలను చాలా నష్టపరచింది. ధింగ్ పట్టణంలో హైస్కూలు, పోలీసుశాలా, వరదనీటిలో మునిగిపోయాయి.

జిల్లాలోయమున, బర్నాని నదులు గట్లుకోసి గ్రామాలపై దూకుతున్నాయి. మజూలిలో మామూలు జీవనానికి భంగకలిగింది. పోలీసుశాలా, ప్రభుత్వ భవనాలు, అన్నీ జలమయమైనాయి. కమలాబారి ఉత్తర లక్ష్మీపూరుమ్యా రాకపోకలు నిలిచిపోయాయి.

బ్రహ్మపుత్ర, దాని ఉపనదులు బాగా పొంగుతున్నాయి. లఖింపూరు, శివసాగరు దర్రాంగ్ కామరూప్, గోల్పారా జిల్లాలలో పంటభూములు మునిగిపోయాయి. ఉత్తర లక్ష్మీపూర్‌లో 28 గ్రామాలు జలమయమైనాయి. దిబ్రుగర్ సబ్‌డివిజన్‌లో 6 గ్రామాలు కొట్టుకుపోయారు. అస్సాంట్రంకు రోడ్డుపై మోకాళ్లలోతు నీరు నిలిచింది. గౌహతిలో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి.

ముఖ్యమంత్రి శ్రీ చాలిహా తూర్పు ప్రాంత రాష్ట్రాల ప్రధాన మంత్రుల సమావేశానికి నేడు కలకత్తాకు బయలుదేరవలసి వున్నది. కాని వరద ప్రాంత పర్యటన చేయదలచి కలకత్తా ప్రయాణం మానుకున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున నేడు అక్కడికక్కడా వెళ్ళలేక పోయారు. రాష్ట్రంలో వరద పరిస్థితుల నెగురుకొనడంలో వైఫల్యానికి తరువాత్తరికలు చేయడమైనదని శ్రీ చాలిహా చెప్పారు.

బీహారులోని బురిగండకీ, బాగ్మతి, నదుల వరదనీరు 784 గ్రామాలను నష్టపరుస్తున్నది. 66928 ఎకరాలలో పంట కొంత దెబ్బతిన్నది. 894 బోట్లు వరద ప్రాంతాలకు పంపారు. ముజఫర్‌పూరు జిల్లా వరద బాధితులకు 20 వేలమందికి సహాయం అందించారు.

అమెరికాలో వరదలు

100 మంది పత్తాలేదు

బొగోటా, ఆగస్టు 19 ఇక్కడకు 260 మైళ్ళు దక్షిణంగావున్న ఫ్లోరెన్సియా పట్టణంలో వరదనీరు ప్రవేశించగా 100 మంది పత్తాలేకుండా పోయారు. పశుపోషణ కేంద్రం పూర్తిగా మునిగిపోయింది. వందలాది ఇళ్ళు దెబ్బతిన్నాయి. పశువధ్వంసం జరిగింది.

స్టేట్ బ్యాంకును ఎందుకు సంప్రదించ కూడదు?

మీకు నాకు సహాయము చేయగలరంటారా?
తప్పకుండా చేయగలరు. సాధిక బ్యాంకు ఏజెంటుని కలుసుకోండి. మీకు స్నేహపూర్వకముగా కావలసిన సలహాను ఉచితముగా ఆయన ఎదురుచూస్తుంటాడు. ఆయన మీకు వత్సరమైన మర్యాదలైన మరియు వినయమైన విధముగా సేవచేయుటకు ఎల్లప్పుడూ సిద్ధమే.

కొన్నింటి సేవలు ఏవి?
మామూలు బ్యాంకింగ్ వ్యవహారములే కాకుండా పెట్టుబడి పెట్టు అవసరాలలో సహాయము మీ అరిక అవసరములకు సహాయము మరియు స్వదేశము మరియు విదేశములలో క్రొత్త వ్యాపార సంబంధముల అభివృద్ధిలో సహాయము మీకు లభిస్తుంది.

నిజమా?
అవును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశమంతటా 900 పైగా ఆఫీసులతో దేశ సేవ చేస్తుంది. వారికి జమ్మూ కాశ్మీర్ నుండి శ్రీలంక మరియు ఇంగ్లండులో కూడ ఆఫీసులు కలవు మరియు ప్రపంచమంతటా ప్రతినిధులు (కరస్పాండెంట్లు) కలరు.

ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోనా?
అవును ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోనే

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారతదేశములో ప్రముఖ బ్యాంకు
TEL

ఉత్తర కటంగాలో షోబే సేనల సమాధి-సహకారణ

గతవారం ప్రారంభమైన ముటడులు ఆగిపోయినట్లు జనరల్ మొబుటూ వెల్లడి

లియోపోల్డ్‌విల్లే, ఆగస్టు 20

ఉత్తర కటంగాలో ఇటీవల కేంద్ర ప్రభుత్వ సేనలకూ, కటంగా సేనలకూ పోరాటం జరిగిన ప్రాంతంలో కటంగా సేనలు సమాధికంగా సమీకరించబడినట్లు మితి ప్రతినిధి ఒకరు రాత్రి ఇక్కడ తెలియజేశారు.

ఆ పోరాటం ఫలితంగా కటంగా సేనలు కిటెంగే అనే పట్నాన్ని వదిలివేశాయి. మన్న 12 15 తేదీల మధ్య ఆ పట్నానికి కి మీ నుంచి 3 రాళ్ళదాడా సైనికులూ పరంజామా నేరినట్లు తెలిసింది. 15-న అక్కడికి చేరిన ఒక పటాలం 22 లారీలు సహా ఎంతో పరంజామాను కోల్పోయింది. 150 మైళ్ళ మేరవున్న ప్రాంతంలో కటంగా సేనలు ముట్టడులు జరిగించాయి. అల్బర్ట్‌విల్లేకి దక్షిణాన పోరాటం జరిగిన ప్రాంతంలో అనేక గ్రామాలనుంచి ప్రజలు తరలిపోయారు. ఆ గ్రామాలు దగ్ధపటలం అయిపోయాయి, అని ఆ ప్రతినిధి చెప్పారు.

ఇది ఇటావుడిగా యుద్ధరంగానికి వెళ్ళి రెండురోజులపాటు తిరిగి చేసిన పర్యటన కాగా సర్వసేనాని జనరల్ మొబుటూ ఇచ్చిన ఆర్డరు ప్రకారం కటంగా సేనల ముట్టడులు నిల్చిపోయినవని అధికారులకు తెలిపినట్లు తెలిసింది. యుద్ధరంగం స్థితి తిరిగిపడిపోయిందనీ కటంగా సేనలు అల్బర్ట్‌విల్లేకి దక్షిణాన 65 మైళ్ళలో కొన్నాళ్ల ఏర్పరుచుకొని వున్నాయనీ ఆయన తెలిపారట.

అల్బర్ట్‌విల్లే ప్రధాన స్థావరంగా ఒక కొత్త ఉత్తర కటంగా రాష్ట్రాన్ని కేంద్రప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసి వుంది. ఆ నగరంలో వుంటున్న కేంద్ర ప్రభుత్వ కమిషనరు క్రమంగా ముట్టుపట్ల ప్రాంతానికి తన అధికారాన్ని వ్యాపింపచేయటానికి ప్రయత్నిస్తూ వున్నారు. ఇంతలో కటంగా సేనలు దాడి ప్రారంభమైంది. కిటెంగే ఆక్రమణతో అది ఇప్పటికి ఆగిపోయింది.

అనారోగ్యం

ఆరోగ్యం

మన్నికైన కేలికో రుమాళ్లు



నేత మరియు అద్దకములలో ఆకర్షణీయమైన డిజైనులవి దొరకు తున్నాయి. పిల్లల పక్కబిట్టలు కూడా.
కేలికో మిల్స్ అహ్మదాబాదు.

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్సామ సం॥ శ్రావణ బ॥ షష్ఠి 1962 సం॥ ఆగస్టు 21 మంగళవారము మం॥ షష్ఠి ఉ 6-45 సప్తమి తె 4-44; భరణి రా 12-36; వర్జ్యం ప 11-1 ల 12-32 తు॥ బ॥ అష్టమి ఆగస్టు 22 బుధవారం ఉ॥ అష్టమి రా 3 18, కృత్తిక రా 11 49, వర్జ్యం ప 12 13 ల 1 46 తు

ఆంధ్రపత్రిక

ఒకరోజుయిది తొలగించిన
పరపర యుపయోగ తన శుభసంజాత కను బా
కొంటుకు పని చేయుటకిది
పళాతు ఉపయోగ పత్రికా ముఖ్య పేజీన
(మహాభారతము)

శ్రీ శుభకృత్నామ సం॥ శ్రావణ బ॥ షష్ఠి
మంగళవారం

పాకిస్తాన్ ఆగడం

పాకిస్తాన్ ఇటీవల భారత దేశంమీద ఒంటి కాలుమీద లేస్తోంది పాక్ అధ్యక్షుడు ప్రసంగాలేమి, పాకిస్తాన్ సైన్యాల, విమానాల చర్యలేమి ఒకటే అర్థాన్ని ప్రదర్శిస్తున్నాయి భారతదేశంతో తగాదా పెట్టకుంటే, ఏదో లాభం కల్గుతుందనే ఉద్దేశం ఈ చర్యలలో ద్యోతకమౌతున్నది. లేకపోతే ఇంత ఇదిగా ఇన్ని ప్రాంతాలలో పాక్ సైన్యాలు ఆగడానికి దిగడంలో అర్థం కనిపించదు.

పాకిస్తాన్ భారతదేశంపై సాగిస్తున్న ఆగడాలు ఒక్క విధంగా లేవు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఆగస్టు 16-న రాజ్యసభలో ప్రకటించిన దాన్ని బట్టి కాశ్మీర్ యుద్ధవిరమణ సరిహద్దులలో విద్రోహచర్యలు కొనసాగించేందుకు పాకిస్తాన్ శిక్షణశిబిరాలు నడిపిస్తున్నది పూంచ్ ప్రాంతంలో సరిహద్దులను అతిక్రమించి భారతదేశం చాకీపై పాకిస్తాన్ కాల్పులు సాగించినట్లు, ఆ కాల్పులు అప్పటికి వారంరోజులుగా సాగుతున్నట్లు పత్రికలలో వార్తలు తెలియజేస్తున్నాయి అంతకముందు కూడా ఇట్టి కాల్పులు జరిగినట్లు విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ పార్లమెంటులో ప్రకటించారు ఇక్కడి పరిస్థితులు ఇట్లావుంటే, అటు తూర్పు పాకిస్తాన్ పశ్చిమ బెంగాలు సరిహద్దుల్లో కూడ ఇట్టి ఆగడాలే జరుగుతున్నాయి పాకిస్తాన్ సైన్యాలు త్రిపురా సరిహద్దులలోను, పశ్చిమబెంగాల్ లోని జల్‌పాయ్‌గురి, కూచ్ బీహార్ జిల్లాల సరిహద్దుల్లోను కేంద్రీకరింప బడుతున్నాయి ఇందులో త్రిపురా సరిహద్దుల్లో రక్షణ బాధ్యతను కేంద్ర సైన్యానికి అప్పగించింది ఇక్కడ ఇంకో విశేషంకూడా వుంది కూచ్‌బీహార్, తూర్పు పాకిస్తానులు కుదుర్చుకున్న ఒక ఒప్పందాన్ని, తూర్పు పాకిస్తాన్ తిరస్కరించింది ఇట్లా పరిస్థితులు, పాకిస్తాన్ ఈ చర్యలవల్ల తీవ్రం అవుతున్నాయి.

పాకిస్తాన్ ఇట్లా ఎందుకు చేసున్నది అంటే, అందుకు కారణం కన్పించడం లేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ గూడా అంటున్నారు అయితే ఏ దేశమూ, ఏ పనిని కారణం లేకుండా చెయ్యదు. అందువల్ల ఇక్కడ ఆ కారణం ఏమిటో ఆలోచించుకోవలసి వుంది భారతదేశం తమ్ము ఏమో చేయబోతున్నది అని పాకిస్తాన్ ఒక ప్రచారాన్ని లేవదీసింది పాక్ అధ్యక్షుడు ఈమధ్యనే అట్టి ప్రసంగం ఒకటి చేసివున్నారు అయితే భారతదేశానికి పాకిస్తాన్‌పై యుద్ధంచేసే ఉద్దేశం లేదని పాకిస్తాన్ కేగాక, ప్రపంచంలోని అన్ని రాజ్యాలకు కూడ తెలుసు. అందువల్లనే పాకిస్తాన్ ఇప్పుడు ఈ రెండు దేశాలమధ్య ఎర్పడితుంను ఎందుకు ఉద్రేకపడుతున్నదన్నదే ప్రశ్న ఎదురవుతున్నది.

ఇందుకు ఒకటి రెండు కారణాలు కన్పిస్తున్నాయి (1) కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోలేకపోవడం. (2) పాకిస్తాన్‌లో ఆర్థిక రాజకీయ పరిస్థితులు అంతగా బాగుండకపోవడం ఇవిగాక మూడో కారణం కూడా ఇంకొకటి పేర్కొనవచ్చు భారతదేశంపై విరోధంతో, ఆ దేశంపైకనకు మల్లేనే దురాక్రమణ చేసిన చైనాతో చేతులు కలుపడం కూడా ఇక్కడ ఒక కారణం కావచ్చు ఇన్ని కారణాలను పురస్కరించుకొని, భారతదేశాన్ని ఇట్లా ఇబ్బందులలో పెడితే ఆ దేశం తమ అండకు, తమ మిత్రుల అండకు లొంగిరావచ్చునన్న ఉద్దేశాన్ని పెట్టుకొని పాకిస్తాన్ ఇప్పుడీ ఆగడాలకు పూనుకొనివుండవచ్చు

ఇక్కడ ఒక్క విషయాన్ని చెప్పవలసివుంది భారతదేశం రిప్యా దగ్గర మిగ్ విమానాలను కొనవలచుకుంటే నానాగోలా చేసిన పాశ్చాత్యరాజ్యాలు, తమ మిత్రమైన పాకిస్తాన్ చైనాతో భారతదేశంపై కత్తి కట్టడంలో చేతులు కలుపుతుంటే, చూచీ చూడనట్టు ఉదాసీనంగా ఊరుకుంటున్నాయి. పైగా ఆ దేశానికి అత్యధునాతనమైన ఆయుధ సామాగ్రిని సమకూర్చిపెడుతున్నాయి అందువల్ల కూడా పాకిస్తాన్ ఈ రకమైన ఔద్ధత్యానికి ఒడికట్టుతున్నదేమో అనిపిస్తున్నది. అసలు పాకిస్తాన్ ప్రదర్శిస్తున్న ఈ ఔద్ధత్యానికి అమెరికా మొదలైన రాజ్యాలు ఆ దేశానికి ఇస్తున్న సైనిక సహాయమే కారణమని ఇప్పటికి అప్పుడే ఎప్పుడో జగద్విదితమైపోయింది అందువల్ల ఆ రాజ్యాలు ఈ దేశాన్ని ఒకహద్దులోవుండేట్టు శాసించనిపక్షంలో, ఆ దేశం తన అరువు బలంయొక్క అహంకారంతో ఏమిచేసినా, అందువల్ల ఏర్పడే సర్వవిపరిణామాలకు ఒక్క పాకిస్తానే గాక, వారుకూడా బాధ్యత వహించవలసివుంటుంది

ఋణంకోసం విజ్ఞప్తి

తృతీయ ప్రణాళికను జయప్రదంగా నిర్వహించడానికి ఆంధ్ర ప్రభుత్వం ప్రజల దగ్గరనుంచి 10 కోట్ల రూపాయలు అప్పుగా తీసుకోదలచుకున్నది అయితే ఈ మొత్తాన్ని అంతా ప్రజలు వ్యష్టిగా ఇవ్వడం అసాధ్యం గనుక, ఆర్థికమంత్రి బ్యాంకులు, వ్యాపార సంస్థలు, భీమా కంపెనీలు మొదలైన వాటినికూడా ఈ ఋణ సేకరణను జయప్రదం చేయవలసిందని కోరుతున్నారు ముఖ్యంగా మద్రాసులో వున్న బ్యాంకులకు, వ్యాపారసంస్థలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ విజ్ఞప్తి చేశారు

ఇందుకు కారణం వుంది ఆంధ్రప్రదేశ్ లో చెప్పుకోదగిన పెద్ద బ్యాంకు లేమీ లేవు మద్రాసులోను, ఇంకా ఇతర రాష్ట్రాలవున్న పెద్ద బ్యాంకులే, ఆంధ్రప్రదేశ్ లోకూడా వ్యాపారం చేసుకుంటున్నాయి. భీమా సంస్థలవిషయంలోను, వ్యాపార సంస్థల విషయంలోను కూడా పరిస్థితి ఇట్లాగే వుంది. అందువల్ల, ఈ సంస్థలన్నీ ఆంధ్ర ప్రభుత్వం జారీచేసిన ఋణాన్ని జయప్రదంచేయవలసిన బాధ్యతను కల్గివున్నాయి

ఇందువల్ల ఈ సంస్థలకు కూడా లాభంవుంది ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందడం అంటే ఈ సంస్థల వ్యాపారం కూడా పెరుగుతుందనే అర్థం. అంతేగాక, బ్యాంకుల ఖజానాలలో మూల్గుతున్న డిపాజిట్ల నిధులను, రిజర్వునిధులను ఇందు నిమిత్తం వినియోగిస్తే వారికి నూటికి 50 నయాపైసలు డిస్కౌంటు మాత్రమే గాక, మొత్తం ఇచ్చిన డబ్బుమీద 4½% వడ్డీకూడా గిట్టుబాటు అవుతుంది ఇది ఒకటి రెండు, దేశం అభివృద్ధికి తగినవిధంగా సహాయంచేసినట్లుకూడా అవుతుంది

అందువల్ల వ్యాపారసంస్థలు, బ్యాంకులు, భీమాకంపెనీలు ఈ ఋణాన్ని జయప్రదం చేయగలవని, అట్లా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తోడ్పడగలవని, ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి పాలించడానికి, క్రిందటిసారి 9 కోట్ల ఋణాన్ని సేకరించినప్పుడు లాగానే, ఇప్పుడు గూడ ముందకు రాగలవని ఆశిస్తున్నాము.

చిత్తూరు లోక్‌సభ ఉపఎన్నిక: పార్టీల బలాబలాల సమీక్ష

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

చిత్తూరు ఆగస్టు 19: చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గములో ఎన్నిక తేదీ దగ్గిరపడినకొద్దీ ప్రచారము మరీ ఉధృతముగా సాగుతోంది ఊరుములు, మెరుపులు వినిపిస్తున్నాయి, కనిపిస్తున్నాయి వర్షము వర్షము మాత్రము అనుమానము. ప్రచారము ఎల్లావున్నా, క్రిందటి సాధారణ ఎన్నికలలో పోలైనన్ని వోట్లు తమపాలు కావడముమీద ఎన్నిక ఫలితము ఆధారపడిఉంటుంది ఈ నియోజకవర్గములో ఎన్నిక కార్యక్రమము నిర్ణయం కావడముతో ఆలస్యమైనా, ప్రచారము మాత్రం సాగుతూవేవుంది ఆంధ్ర, మద్రాస్ ముఖ్యమంత్రులు, మంత్రులు స్వతంత్రపార్టీ వ్యవస్థాపకులు, రాజాజీ, మసానీ అగమనముతో ప్రచారము తారాపథము అందుకున్నది పక్షాలు సమావేశాలు జరిగేరోజు అంటూలేదు కాని, వరుణుడేవుడు ఉభయ పక్షాల సమానముగా కరుణిస్తూ యధాశక్తి ఆటంకము కలిగిస్తున్నాడు

చిత్తూరు నియోజకవర్గములో ఎవరినోట విన్నా స్వతంత్రకు మెజారిటీ తప్పదంటున్నారు కాని, పార్లమెంటరీ నియోజకవర్గము మొత్తముమీదచూస్తే, ఈ అభిప్రాయానికి ఆధారము అంతగా కనబడ్డటంలేదు

గత సాధారణ ఎన్నికలలో రెండు శాసన నియోజకవర్గాలలో కాంగ్రెసు రెండు నియోజకవర్గాలలో స్వతంత్రపార్టీ గెలిచారు. రెండు నియోజకవర్గాలు కమ్యూనిస్టులవరమైనాయి ఒకటి ఇంటిపెండెంటుకు దాఖలు అయింది మొత్తముమీద స్వతంత్రపార్టీకన్న కాంగ్రెసు దాదాపు 50 వేల వోట్లు అధికముగా వచ్చాయి కాంగ్రెసు గెలిచిన స్థానాలలో స్వతంత్రపార్టీకి బలము తక్కువగాఉంది స్వతంత్రపార్టీ గెలిచిన నియోజకవర్గాలలో కాంగ్రెసు వుంది అనిపించుకుంది కమ్యూనిస్టులు గెలిచిన నియోజకవర్గాలలో స్వతంత్రపార్టీకన్న కాంగ్రెసుకే బలము అధికము అందువలన ఆ ఎన్నికల ఫలితము ఈ ఎన్నికమీద ఎల్లాంటి ప్రభావము చూపగలదో వూహించడానికి కొన్ని ఆధారాలు లేకపోలేదు

కమ్యూనిస్టులు తమపారి స్వతంత్రపార్టీని వ్యతిరేకిస్తున్నారు గత ఎన్నికల్లో వెగ్గిన ఇండిపెండెంటు ఈపారి కాంగ్రెసుకు అనుకూలముగా మారినట్లు చెప్పుతున్నారు పోలింగ్ ఎంత ఎక్కువగాఉంటే కాంగ్రెసుకు అంత అనుకూలము

ఈ ఎన్నికలలో ప్రచారము కుల ప్రాతిపదికకు జరుగుతూఉండటమంతోపాటు ఆంధ్రులకు ఏ విధముగాను సంబంధములేని విచ్ఛేదకర లక్ష్యాలుగల ద్రవిడ మున్నేట్ర కజగము చిత్తూరులో పీఠము ఏర్పరచుకుంది ఈ శక్తులు విద్యావంతులైనవారిమీద నిరక్షర సామాన్య జనముమీద ఎక్కువ ప్రభావము చూపుతున్నది

రెండు పక్షాలవారు ఈ ఎన్నిక ఫలితాన్ని ప్రతిష్ఠకు ముడిపెట్టి సర్వశక్తి వినియోగించి కృషి చేస్తున్నాయి ఒకవైపు మంత్రులూ మరొకవైపు అగ్రనాయకులు, ఒకవైపు ప్రాపకముకోసము ప్రాకులాడే జనము, రెండవవైపు దశాబ్దాల తరబడి అసంతృప్తితో బాధపడేవారు. కాని, సిద్ధాంతాలకు, కార్యక్రమానికి సంబంధము తక్కువ

ఒకవిధముగామాస్తే, ఉభయపక్షాల వైఖరిలో ప్రణాళికకు సంబంధించినంతవరకు వేడా అంతగా కనబడదు ఒకరు ప్రణాళికలను అమలు జరుపుతున్నారు రెండవవారు తాము ప్రణాళికలకు వ్యతిరేకము గాదంటున్నారు

కాంగ్రెసు ప్రభుత్వము ఇటీవల విధించిన పన్నులు, స్వతంత్రపార్టీకి చక్కటి ప్రచార సాధనముగా పనికివచ్చింది పన్నులను స్వతంత్రపార్టీ ఖండించినా, తాము పన్నులు లేకుండ చేస్తామని చెప్పడములేదు. ఆ మాటకు మొన్న రాజాజీ మాట్లాడుతూ, తాము ప్రణాళికాబద్ధమైన వ్యవస్థకు వ్యతిరేకులుగామని అన్నారు ఇక పుర్వ ఎక్కువ ఆవే ప్రశ్నలమంతం. ఉభయ పక్షాల తరపున నిలబడ్డ అభ్యర్థులు ఇద్దరు కాంగ్రెసు తరపున శ్రీ టి యస్ విశ్వనాథరెడ్డి స్వతంత్రపార్టీ తరపున శ్రీ యస్ జి రంగా ఉభయులు మన్నున కాంచివారు మన్నించదగినవారు ఇద్దరు పార్లమెంటు మాజీ సభ్యులు. ఇద్దరు క్రిందటి ఎన్నికల్లో వోడిపోయినవారు ఉభయులకు వారి వారి పక్షాల తండ పూర్తిగా వుంది

కాంగ్రెసు అభ్యర్థుడు శ్రీ దామోదరం సంజీవయ్యవచ్చి ప్రచారము చేసివెళ్లారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, మంత్రులు ఉత్సాహవంతులు బి వి గురుమూర్తి, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చొక్కారావు, చీఫ్ విప్ శ్రీ యల వి ఎస్ మబ్బరాజు, శ్రీ వి బి రాజు, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఆర్ వాదమునిరెడ్డి శ్రీ యస్ పి చెంగల్రాయుడాయుడు కె అదికేశవులునాయుడు, కె ఏకరుయాకర్ రెడ్డి మొదలైనవారు చిత్తూరులోని నియోజకవర్గములోని ఇతర కేంద్రాలలో మకాం వేసి, ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గ్రామ గ్రామానికి వెళ్ళి ప్రచారము చేస్తున్నారు

ఈ స్వతంత్రపార్టీ తరపున రాజాజీ మసానీలు వచ్చి ప్రచారము చేసివెళ్లారు. శ్రీయుతు గౌతు లచ్చన్న, పి రాజగోపాలనాయుడు సి. డి. నాయుడు, శ్రీ యస్ పి వెంకట కృష్ణ ప్రచారము చేస్తున్నారు. ఈ ఎన్నికలలో ప్రచారముకోసము ఉభయ పక్షాలు అవలంబిస్తున్న పద్ధతులు, అనుబంధాలు హద్దుదాయకముగాలేవు ఒకరికి విరోధులైన కమ్యూనిస్టుల సహకారము మరొకరికి జాతి వ్యతిరేకపార్టీ డి యం కె తో పొత్తు స్వతంత్రపార్టీవారు మహారాణి గాయత్రీదేవిని ఎలివిద్దామనుకుంటే, కాంగ్రెసువారు హైదరాబాదునుండి మహిళా పార్లమెంటు సభ్యురాలిని పిలిపించి ప్రచారము చేస్తున్నారు.

స్వతంత్రపార్టీవారు పార్లమెంటులో కొత్త రక్తము ప్రవేశించాలంటే శ్రీ రంగాగారిని ఎన్నుకోవాలని అంటున్నారు ప్రతిపక్షము బలముగా ఉండాలంటే, వారు పార్లమెంటులో ఉండాలంటున్నారు తమ పార్టీ బలము క్రిందటి ఎన్నికల్లోకంటే బాగా ఉందంటున్నారు ఇటీవల విధించిన అదనపు భూమిశిస్తు చట్టము రైతులో అసంతృప్తిని రేకెత్తించిందంటున్నారు హరించిపోయిన ప్రజల స్వాతంత్ర్యమును పునరుద్ధరించాలంటున్నారు

కాంగ్రెసువారు తరతరలుగా ఈ నియోజకవర్గము కాంగ్రెసునే గెలిపిస్తోందంటున్నారు స్వాతంత్ర్యము పేరట ప్రజలు అభ్యుదయాన్ని అరికట్టేవారిని ప్రజలు బలపర్చరని వారి వాదము

ఉభయపక్షాలవారు గాంధిగారిపేరు చెప్పుకొంటున్నారు చిత్తూరులో గాంధిగారికి అసలు నిసలు వారసుడు రాజాజీ అనేటంతవరకు సాగింది మొత్తము ఈ ఎన్నిక ధర్మమా అని వామపక్షము, దక్షిణపక్షము అని ప్రజలలో విర్విష్టమైన చలిత ఏర్పడినమాట నిజము కుల విభేదాలు ఈ చీలికల పుట్టించుకోకుండా ఇదమిద్దముగా ఒక అభిప్రాయానికి రావడానికి వీలు లేకుంచా చేస్తున్నాయి క్రిందటి ఎన్నికలలో ఈ కులతత్వము ప్రబలి కాంగ్రెసులో ఏర్పడిన చీలికలువల్ల కనీసము రెండుస్థానాలుకోల్పోయిందంటున్నారు ఈపారి ఒక త్రాటిమీద నడవడానికి తీర్పాటు జరుగుతోంది ఇది కాంగ్రెసుకు శుభసూచకముగా భావిస్తున్నారు.

అదీగాక శ్రీ విశ్వనాథరెడ్డిగారు స్థానికులు రంగాగారు ఒక సిద్ధాంతము పార్టీ తరపున నిలబడుతున్నారు స్థానిక ప్రజలలో సన్నిహిత సంబంధములేదు వ్యక్తుల గుణశతాలు, కులతత్వాలు, స్థానిక అనుబంధ సంబంధాలు ఎన్నికల ఫలితము అంచనా వేయడములో ప్రాముఖ్యము వహిస్తాయి.

ఈ సందర్భములో ఈ నియోజకవర్గములో కిందటి ఎన్నిక పరిశీలిద్దాము.

చిత్తూరులో స్వతంత్రపార్టీ అభ్యర్థి 22 వేల మెజారిటీతోనేగాడు కాంగ్రెసు అభ్యర్థికి 13 వేల చిల్లరవోట్లు పడ్డాయి అలము పెరిగిందని స్వతంత్రపార్టీవారు చెపుతున్నా, ప్రభుత్వము ఇటీవల కొత్త సమస్యలు విధించినా స్వతంత్రపార్టికి పెద్ద అండగా నిలిచిన వ్యాపారస్తులలో కూడా ద్వంద్వాభిప్రాయం లేకపోలేదు ఉదాహరణకు విక్రయంచేసిన మామూలులో జబర్దస్తీ జరుగుతున్నా, ఈ సమస్యనుంచిందే స్వతంత్రపార్టీ నాయకుడిని కొందరిలో అభిప్రాయములేకపోలేదు పట్టణాల్లో ముఖ్యంగా వాణిజ్య రంగములోయిలాటిభావము వుంది ఏమైనా ఈ నియోజకవర్గములో మెనుకటి లెక్కలు తారుమారుఅయ్యే అవకాశములేదు

బలాబలాలు

తమసంపత్తిలో స్వతంత్రపార్టీ అభ్యర్థి 7 వేల మెజారిటీతో నెగ్గారు కాంగ్రెసు అభ్యర్థికి 17 వేల వోట్లు వచ్చాయి ఈ నియోజకవర్గములోను విజ్ఞుల అభిప్రాయంబట్టి మార్పు అంతగా ఉండదు

చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో గత ఎన్నికలో పోలైన వోట్ల వివరాలు —

మొత్తంవోట్లు	4,37,865
పోలైన వోట్లు	2 87,214
1 శ్రీ యం అనంతశయనం అయ్యంగార్ (కాంగ్రెసు)	1,30 026
2 డా పి వి యల్ నారాయణ (ఇం)	1,06,062
3 శ్రీ సిద్దయ్యనాయుడు (ఇండిపెండెంటు)	52,126
చెల్లని వోట్లు	8,929

నియోజకవర్గం	మొత్తం వోట్లు	పోలైన వోట్లు	స్వ	పా	కాంగ్రెస్	కమ్యూ	ఇండిపెండెంట్లు
1 చిత్తూరు	59602	49546	35256	13224			
2 పుంగనూరు	65380	46771		27837			27087
3 మదనపల్లి	64579	35269	4769	11391	17357		
4 తవనంపల్లి	59176	46723	24791	17997			2860
5 కుప్పం	69700	50030	1572	13882	22534		
6. పలమనేరు	56495	26185	4556	11776			8578
7 పేరంబేరి	63933	49700		24700			25000
	437865	304224	70944	120807	39891		43525

ఈ మదనపల్లి కుప్పం నియోజకవర్గాలలో కమ్యూనిస్టులు గెలిచారు మదనపల్లిలో 11 వేలు, కుప్పంలో 13 వేల వోట్లు కాంగ్రెసుకు వచ్చాయి ఆ నియోజకవర్గాలలో మదనపల్లిలో 6 వేలు, కుప్పము 16 వందల వరకు వోట్లు వచ్చాయి కమ్యూనిస్టులు పూర్తిగా మద్దతు ఇచ్చినా, ఇవ్వకపోయినా ఈ రెండు నియోజకవర్గాలలో కాంగ్రెసు బలముగాఉన్నదనేది నిస్సందేహము

ఈ స్వతంత్ర అభ్యర్థి గెలిచిన నియోజకవర్గము పేరంబేరి లేదా మూడు వందలు స్వతంత్రపార్టీ అభ్యర్థి పెట్టని కారణము చేత ఆ పార్టీబలమును పూహించడానికి వీలు లేదు ఈ నియోజకవర్గములో గెలిచిన అభ్యర్థి ఇప్పుడు పూర్తిగా కాంగ్రెసును బలపరుస్తున్నారని అందరు చెపుతున్నారు ప్రచారము కూడా అల్లాగేవుంది

కాంగ్రెసు అభ్యర్థులు గెలిచిన నియోజకవర్గాలు పుంగనూరు, పలమనేరు, పుంగనూరులో తలిమా అభ్యర్థులు అందరికన్నా ఎక్కువవోట్లు కాంగ్రెసు అభ్యర్థికి వచ్చాయి పలమనేరులో స్వతంత్రపార్టీ అభ్యర్థికి కాంగ్రెసు అభ్యర్థికి 7 వేల వోట్లు తేడా వుంది మొత్తముమీద వెనుకటి పరిస్థితులలో చెప్పుకోతగ్గ పెద్ద మార్పులేదు స్వతంత్రపార్టీ వశపరచుకున్న నియోజకవర్గాలలో కాంగ్రెసుకు బలము క్రిందిగాని, కాంగ్రెసు గెలిచిన నియోజకవర్గాలలో స్వతంత్రపార్టికి బలము తక్కువగా కనిపిస్తున్నది దీనితోడు కమ్యూనిస్టులు వశపరచుకున్న నియోజకవర్గాలలో కొంతమటు కైనా కాంగ్రెసుకు బలం లభించి పేరంబేరి అనుకూలమైతే కాంగ్రెసు గెలిచే అవకాశమే ఎక్కువ కాని, కాంగ్రెసువాదులు పూర్తిగా వెనుకటి తత్వానికే లోబడి స్వతంత్రపార్టీ చెపుతున్నటుగా వారి బలం అధికముగా పెరిగితే ఫలితము మరోవిధముగా ఉంటుంది

ఆకరున ప్రచారముగూర్చి మరొకమాట స్వతంత్రపార్టీ నినాదాలు వినిపించినంతగా కాంగ్రెసు నినాదాలు మిన్నంటడములేదు శ్రీ విశ్వనాథరెడ్డి శ్రమించి నియోజకవర్గము అంతా తిరుగుతున్నారు శ్రీ రంగా వ్యక్తిగతముగా ప్రతిఒక్కరిని కలుసుకొనుటకు ప్రయత్నము చేస్తున్నారు మొన్న చిత్తూరు బస్టాండులో ప్రతి ప్రయాణికుని దుకాణముదార్లను కలుసుకొనుటకు పూనుకొన్నారు

ఈ నియోజకవర్గములో మొత్తము 4 లక్షలమంది వోటర్లు ఉన్నారు 514 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి 2 500 సిబ్బంది పని చేస్తారు వోట్ల లెక్కింపు 26 వ ప్రారంభమై 27 వ ఫలితము ప్రకటిస్తారు

గత ఎన్నికలో శాసనసభ నియోజకవర్గాలలో వివిధ పార్టీలకు పోలైన వోట్ల వివరాలు

కేరళ కాంగ్రెస్

విభేదాలు విస్మరించి పనిచేయాలని నిర్ణయం

ఎర్నాకులం, ఆగస్టు 18: పార్టీలోని విభేదాలన్నిటిని విస్మరించి పంచ్ శేషుస్సు కొరకూ, రాష్ట్ర పునర్నిర్మాణ కొరకూ పటిష్టమైన భావంతో పనిచేయాలని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం నేడు నిర్ణయించింది.

పార్టీలోని ప్రస్తుత కీలక పరిస్థితిని అంతం చేయటానికి ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఈ సందర్భంగా ప్రతిపాదించిన తీర్మానాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఆమోదించింది

ఆహారోత్పత్తి కారణాలపై శ్రీ శంకర్, శ్రీ కోయాలు మినహా మిగిలిన కాంగ్రెస్ మంత్రులంతా నేటి సమావేశానికి హాజరైనారు సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి గోవిందన్ నాయర్ అధ్యక్షత వహించారు

పార్టీలోకాని, పార్లమెంటరీ విభాగంలో కాని ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలందరూ జిల్లా, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల కార్యవర్గ సభ్యులు సమావేశంలో తమతమ విభేదాలను అంతం చేసి కాని సంస్థ శ్రేయస్సుకు కృషి చేయాలనీ, అది సాధ్యంకాని పరిస్థితులలో అందుకుగాను నియమింపబడిన నాయకులు సభ్యుల ఉన్నతాధికార సంఘానికి విషయాన్ని నివేదించాలనీ, ఈ సంఘపు నిర్ణయానికి కాంగ్రెస్‌వారు అంతా బద్ధులనీ ఈ తీర్మానం విరించింది

గతముగా ప్రతిఒక్కరిని కలుసుకొనుటకు ప్రయత్నము చేస్తున్నారు మొన్న చిత్తూరు బస్టాండులో ప్రతి ప్రయాణికుని దుకాణముదార్లను కలుసుకొనుటకు పూనుకొన్నారు

ఈ నియోజకవర్గములో మొత్తము 4 లక్షలమంది వోటర్లు ఉన్నారు 514 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి 2 500 సిబ్బంది పని చేస్తారు వోట్ల లెక్కింపు 26 వ ప్రారంభమై 27 వ ఫలితము ప్రకటిస్తారు

గత ఎన్నికలో శాసనసభ నియోజకవర్గాలలో వివిధ పార్టీలకు పోలైన వోట్ల వివరాలు

కేంద్ర ఫిల్ము సలహా సంఘం ఏర్పాటు విషయం పరిశీలిస్తాం

చలనచిత్రపరిశ్రమ ప్రతినిధులకు మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి హామీ

విజయవాడ, ఆగస్టు 19

చలనచిత్ర పరిశ్రమలోని వివిధ అంశాలకు సంబంధించిన విషయాలపై సలహా యిచ్చేందుకు కేంద్ర ఫిల్ము సలహా సంఘాన్ని ఒక దానిని ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలిస్తామని కేంద్ర రేడియో సమాచారశాఖల మంత్రి డా॥ బి గోపాలరెడ్డి నేటి రాత్రి యిక్కడ ఫిలిం పరిశ్రమ ప్రతినిధులకు చెప్పారు.

చలనచిత్ర ప్రదర్శకులకు ఫిలింస్ డివిజన్ వారు సర్టిఫికేట్లు జారీచేయటంలోను, డాక్యుమెంటరీ చిత్రాల వార్తా చిత్రాలను పంపిణీ చేయటంలోను జరుగుతున్న హేతుబద్ధమైన అలసత్వాలు యిక మీదట జరుగకుండా దూడటానికి సాధ్యమైన అన్నిచర్యలు తీసుకోబడుతున్నవని మంత్రి శ్రీ బి గోపాలరెడ్డి హామీ యిచ్చారు

చలనచిత్ర నిర్మాతలు కొత్త చిత్రాలు తీసేటప్పుడు జాతీయ సమైక్యతా సమస్యను దృష్టిలో పుంచుకోవాలని కోరారు

చలనచిత్ర ప్రదర్శకులకు ఫిలింస్ డివిజన్ వారు సర్టిఫికేట్లు జారీచేయటంలో ఆలస్యం జరుగుతున్నదని, తెలుగు చిత్రాలు తీసేందుకు ముడిఫిలిం కొరవడ్డదని, తత్కారణంగా కార్మికులు, తదితర వినోదపరిశ్రమ పరిశ్రమల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, యింకా యిలాంటి సమస్యలను ఫిలిం పరిశ్రమ ఎదుర్కొంటున్నదని తెల్పుతూ ఆంధ్రప్రదేశ్ ఫిలిం వాణిజ్యమండలి జాతీయ మంత్రికి విజ్ఞాపనపత్రాన్ని సమర్పించారు ఫిలింస్ డివిజన్ కార్యాలయంను హైదరాబాద్ నుండి విజయవాడకు మార్పుటం అవసరమని, తెలుగు చిత్రాలకు ప్రత్యేకంగా ఒక ఫిలిం సెన్సారు బోర్డును ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు

విజ్ఞాపనపత్రానికి సమాధానమిస్తూ మంత్రి డా॥ బి గోపాలరెడ్డి యింకా యిలా చెప్పారు

"ఫిలిం పరిశ్రమకు సాధ్యమైనంత వరకు ప్రోత్సాహమిచ్చేందుకు ప్రభుత్వం శ్రద్ధ వహించింది చలనచిత్ర పరిశ్రమ వార్తాచిత్రాలు, డాక్యుమెంటరీలద్వారా ప్రజలకు విద్య గిఱంతానికి తుంచి పాధ్యమముగాత్రమేగాకుండా ప్రభుత్వానికి బాగా ఆదాయాన్ని చేకూర్చుటకూడా

తెలుగు చిత్రాలకు ప్రత్యేకంగా సెన్సారు బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు దక్షిణాదినుండి తెలుగు తమిళ చిత్ర నిర్మాతలనుండి తమ చిత్రాలలో కోతలపడుతున్న వని కొన్ని, తమచిత్రాల ప్రదర్శనకు అనుమతి యివ్వడంలో ఆలస్యము జరుగుతున్నదని మరి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. దక్షిణాది చలనచిత్ర నిర్మాతలు తమ చిత్రాలలో అసభ్యకరమైన సీనులు లేకుండా చూసుకోవటంలో తీరిక లేకుండా పోతున్నారని యిటువంటి ఫిర్యాదులు వస్తుపడుతుంటాయి. సెన్సార్ బోర్డులో తెలుగుచిత్రాల ప్రతినిధులను కూడా నియమించి తమ విజ్ఞాపనలు వినేటట్లు చేయగలమని మంత్రి హామీ ఇచ్చారు

తెలుగు చిత్రాలకు ప్రత్యేకంగా సెన్సారు బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు దక్షిణాదినుండి తెలుగు తమిళ చిత్ర నిర్మాతలనుండి తమ చిత్రాలలో కోతలపడుతున్న వని కొన్ని, తమచిత్రాల ప్రదర్శనకు అనుమతి యివ్వడంలో ఆలస్యము జరుగుతున్నదని మరి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. దక్షిణాది చలనచిత్ర నిర్మాతలు తమ చిత్రాలలో అసభ్యకరమైన సీనులు లేకుండా చూసుకోవటంలో తీరిక లేకుండా పోతున్నారని యిటువంటి ఫిర్యాదులు వస్తుపడుతుంటాయి. సెన్సార్ బోర్డులో తెలుగుచిత్రాల ప్రతినిధులను కూడా నియమించి తమ విజ్ఞాపనలు వినేటట్లు చేయగలమని మంత్రి హామీ ఇచ్చారు

తెలుగు చిత్రాలకు ప్రత్యేకంగా సెన్సారు బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు దక్షిణాదినుండి తెలుగు

'వైజ్ఞానిక ప్రగతి సాధనకు ఆంగ్లభాషాపరిజ్ఞానం ముఖ్యం'

నెహ్రూ అభిప్రాయం తర్జుమాకు తెరపిలివ్వనంతగా శాస్త్రసాంకేతికాభివృద్ధి సాగుతున్నదని వివరణ

బొంబాయి, ఆగస్టు 19

భారతీయ భాషలు ఒకదానితో సంబంధాలు పెట్టుకొని విదేశీభాషలతో కూడ ముఖ్యంగా ఆంగ్లభాషతో నిరంతర సంబంధాలు పెట్టుకుంటే త్వరితగతిని అభివృద్ధి చెందగలవని ప్రధాని నేడిక్కడ అన్నారు. అభివృద్ధి చెందుతున్న భాషాలు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానాల విషయంలో ప్రపంచం మొత్తానికి ఆంగ్లభాష గవాక్షం లాంటిదని ప్రధానమంత్రి అన్నారు.

భారతీయ విద్యాభవన్ వారు ఆరంభించిన కుర్లా కళాశాల ఇంజనీరింగు కళాశాలకు ప్రారంభోత్సవం చేస్తూ ప్రధాని పైవిధంగా అన్నారు. ఈ సందర్భంలోని విద్యాభవన్‌కు సంబంధించిన 'పుస్తక విశ్వవిద్యాలయం ప్రచురణ'లలో 100 గ్రంథాన్ని ఆవిష్కరించారు.

విద్యాభవన్ సాహిత్య అకాడమీ తదితర ప్రచురణ సంస్థలవారు తక్కువ ధరలకు పుస్తకాలు ప్రచురిస్తున్న విషయం ప్రస్తావించి ప్రధానమంత్రి దేశంలో వార్తాపత్రికలను తిరిగి పంచికలను పుస్తకాలనూ చేరిక భాషలో కాకుండా ప్రచురిస్తే మంచి భవిష్యత్తు ఉండగలదని ప్రధాని అన్నారు.

ప్రజలు స్వంత గ్రంథాలయాలను ఏర్పాటు చేసుకునే అలవాటు చేసుకోగల్గితే, గ్రంథాలయాలను ఉపయోగించుకోగలరని ప్రధాని ఆశించారు.

సాహిత్య అకాడమీ భాషాభివృద్ధికి దేశభాషల్లో చేయవలసిన కృషిని ప్రధాని ప్రశంసించారు. ప్రతిభావంతులు భిన్నాభిప్రాయంతో రాజకీయవాదులను అవమానిస్తూ, నిందిస్తూ చేస్తున్న ప్రసంగాలను ఇకనయినా ఆపాలని శ్రీ సుహ్రవర్దీ విజ్ఞప్తి చేశారు.

"గత కొన్ని రోజుల నుండి మమ్మల్ని అగౌరవిస్తూ, అవమానిస్తూ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఈ వాదులు ఆ అవమానాలకు పాలయిన రాజకీయ వాదులే. వీరు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేదు. ఆ పార్టీలు ప్రజాభిప్రాయంతో రాజకీయ వాదులను అవమానిస్తూ, నిందిస్తూ చేస్తున్న ప్రసంగాలను ఇకనయినా ఆపాలని శ్రీ సుహ్రవర్దీ విజ్ఞప్తి చేశారు.

విద్యాభవన్ సాహిత్య అకాడమీ తదితర ప్రచురణ సంస్థలవారు తక్కువ ధరలకు పుస్తకాలు ప్రచురిస్తున్న విషయం ప్రస్తావించి ప్రధానమంత్రి దేశంలో వార్తాపత్రికలను తిరిగి పంచికలను పుస్తకాలనూ చేరిక భాషలో కాకుండా ప్రచురిస్తే మంచి భవిష్యత్తు ఉండగలదని ప్రధాని అన్నారు.

ప్రజలు స్వంత గ్రంథాలయాలను ఏర్పాటు చేసుకునే అలవాటు చేసుకోగల్గితే, గ్రంథాలయాలను ఉపయోగించుకోగలరని ప్రధాని ఆశించారు.

సాహిత్య అకాడమీ భాషాభివృద్ధికి దేశభాషల్లో చేయవలసిన కృషిని ప్రధాని ప్రశంసించారు. ప్రతిభావంతులు భిన్నాభిప్రాయంతో రాజకీయవాదులను అవమానిస్తూ, నిందిస్తూ చేస్తున్న ప్రసంగాలను ఇకనయినా ఆపాలని శ్రీ సుహ్రవర్దీ విజ్ఞప్తి చేశారు.

"గత కొన్ని రోజుల నుండి మమ్మల్ని అగౌరవిస్తూ, అవమానిస్తూ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఈ వాదులు ఆ అవమానాలకు పాలయిన రాజకీయ వాదులే. వీరు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేదు. ఆ పార్టీలు ప్రజాభిప్రాయంతో

శ్రీ సుహ్రవర్దీ విడుదల

రాజకీయవాదులయెడల ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ ప్రసంగం

కరాచీ, ఆగస్టు 19 కేంద్ర ప్రభుత్వాదేశంతో సెంట్రల్ జైలునుంచి విడుదలయిన పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి శ్రీ హెచ్ ఎస్ సుహ్రవర్దీ తిమన బేషరతుగా విడుదలచేశారని ప్రకటించారు.

విడుదలయిన కొద్ది సేపటికి పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ, అపకీర్తి పాలయారు చేయదుర్భిప్రాయంతో రాజకీయవాదులను అవమానిస్తూ, నిందిస్తూ చేస్తున్న ప్రసంగాలను ఇకనయినా ఆపాలని శ్రీ సుహ్రవర్దీ విజ్ఞప్తి చేశారు.

"గత కొన్ని రోజుల నుండి మమ్మల్ని అగౌరవిస్తూ, అవమానిస్తూ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఈ వాదులు ఆ అవమానాలకు పాలయిన రాజకీయ వాదులే. వీరు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేదు. ఆ పార్టీలు ప్రజాభిప్రాయంతో

ఆంధ్రప్రభుత్వం కోరినరు. 10 కోట్ల ఋణాన్ని జయప్రదం చేయండి

మద్రాసులో బ్యాంకర్లకు, పారిశ్రామికులకు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అభ్యర్థన

రాష్ట్ర అభివృద్ధికృషి సమీక్ష సహాయానికి బ్యాంకర్ల హామీ

మద్రాసు, ఆగస్టు 20

"ఆంధ్రప్రభుత్వం సేకరించ తలపెట్టిన 10 కోట్ల ఋణం పూరిగా వసూలయ్యేందుకు తోడ్పడి, ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతికృషిలో యథాశక్తి సహకరించండి" అని ఆర్థికమంత్రి శ్రీ శాసు బ్రహ్మానందరెడ్డి, మద్రాసులోని ప్రముఖ బ్యాంకర్లకు, పారిశ్రామిక యజమానులకు విజ్ఞప్తి చేశారు.

నిన్న రాత్రి కొంతలుకొన్న మెగ హోటల్ లో పిలవందరినీ విందుకు ఆహ్వానించి బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు, గత రెండు ప్రణాళికలలో సాధించిన అభివృద్ధి మూడవ ప్రణాళికలో పంకల్పించిన కార్యక్రమాలు వివరించి, బ్యాంకర్ల పారిశ్రామికుల సహకారాన్ని అర్థించారు.

ఈ విందుకు నగరంలోగల పెద్ద బ్యాంకు యజమానులు, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు స్టాక్ ఎక్స్ఛేంజి అధ్యక్షులు, హాజరైనారు.

బ్యాంకర్ తరపున బ్యాంకర్ సంఘాధ్యక్షుడు, నగరంలో సెంట్రల్ బ్యాంకు ఏజెంటు అయిన శ్రీ డి ఎస్ శాస్త్రి, పారిశ్రామికుల తరపున శ్రీ కొఠారి ఆంధ్రప్రభుత్వ ఋణాన్ని జయప్రదం చేయడంలో సంపూర్ణంగా తోడ్పడగలమని హామీ ఇచ్చారు.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తన ఆహ్వానాన్ని అందుకుని, ప్రముఖులందరూ విందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, అందరినీ కలుసుకుని పరిచయాన్ని అభివృద్ధి చేసుకోడానికి, ఆంధ్రప్రదేశ్ సమస్యలు వివరించి మీ సహాయాన్ని కోరడానికి" ఈ విందు సమావేశాన్ని ఏర్పాటుచేసినట్లు చెప్పడించారు.

ఆర్థికమంత్రి తమ ప్రసంగంలో ఇలా అన్నారు.

"ఇటీవలవరకు ఆంధ్ర – మద్రాసు అనేదేదా లేకుండా అందరం కలిసే ఉన్నాం. ఆంధ్రప్రాంతం మద్రాసు నుంచి విడిపోయి ప్రత్యేక రాష్ట్రం గా రూపొందినా, అదృష్ట వశాత్తు వెనుకటి స్నేహ భావాలు అలానే ఉన్నాయి. ముందుతరాల సంగతి నేనూ కానీ నేనేం తూర్పులో మాత్రం మన ప్రాంతాలు వేరైనా, మనలలో చాలా సంప్రదాయాలు ఒక్కటై, మన అన్యోన్యత విడదీయరానిదిగా ఉంది. కనుక మీ సహాయాన్ని కోరే అధికారం నాకు మీకు సహాయపడవలసిన బాధ్యత మీకు ఉంది.

ఆంధ్రప్రదేశ్ ఆర్థికపరంగా తెచ్చిపెట్టకుండా ఏర్పాటైంది కొత్త ఆంధ్రరాష్ట్రం మొట్టమొదట మద్రాసు నుండి వేరు పడ్డాం మేం అనేక చిక్కులను ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ మీకు తెలిసినదే. వాటన్నింటిని అధిగమించి, మంచి అభివృద్ధిని సాధించగలిగాము.

1956–57 లో రెండవ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికరంగంలో, పరిశ్రమలలో

సీపా న్యూస్‌ప్రింట్ ఉత్పత్తిఖర్చు రెట్టింపు

ముడిసరుకు ధరలు పెరిగాయని జవాబు

న్యూఢిల్లీ, ఆగస్టు 16 సీపా మిల్లులో ఉత్పత్తి అయ్యే న్యూస్ ప్రింటు ఉత్పత్తిధర మొదట అంచనా వేసిన ధరకన్నా ఇప్పుడు రెట్టింపయిందని పరిశ్రమలమంత్రి శ్రీ కనంగో నేడు రాజ్యసభలో వెల్లడించారు

ముడిపదార్థాల ధరల పెరుగుదల, రసాయనిక ద్రవ్యాలు, ఇంధనం, నూనె కార్మిక వేతనాల పెరుగుదల 106 రూపాయల అదనపుదల భారాన్ని టన్ను ధరలో కలపటం ఈ పెరుగుదలకు కారణమని అయన అన్నారు. మొదట టన్నుకు 478 రూపాయలు ఖర్చుకాగలదనుకోగా 1961-62 లో ధర 870 62 రూపాయలైందని అయన అన్నారు.

1956-57 లో ఉత్పత్తి లక్ష్యాన్ని ఉత్పత్తి కేంద్రం 16648 టన్నుల వ్యత్యాసంఉందనీ, ఇప్పుడు 1962 63 లో ఈ వ్యత్యాసం 8 వేల టన్నులకు దిగిపోయిందనీకూడ మంత్రి వెల్లడించారు

న్యూస్‌ప్రింట్ దిగుమతి లైసెన్సుల జారీలో కొంతజాప్యం జరిగిందనీ, దిగుమతి పంపిణీ విధానాలు పునఃపరిశీలనలో ఉండటమే యిందుకు కారణమనీ, ఇప్పుడీ లైసెన్సులన్నిటినీ సత్వరం జారీ చేయబడుతున్నాయనీ, అంతర్రాష్ట్ర వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షా నేటి రాజ్యసభ సమావేశంలో శ్రీ ఎ బి వాజ్‌పాయికి తెలియజేశారు.

'అజయ్‌ఘోష్ నిధి'

5 లక్షల సేకరణకు కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 19 — 'అజయ్‌ఘోష్ నిధి'కి రూ 5 లక్షలు సేకరించటానికి దేశవ్యాప్తంగా ఒక ప్రయత్నం నిర్వహించటానికి భారతి కమ్యూనిస్టు పక్షం జాతీయసంఘం నిశ్చయించుకున్నది ఈ డబ్బాన్ని కి శ్రీ అజయ్‌ఘోష్ పేరిట నిర్మింపబడే కేంద్ర పార్టీ కార్యస్థాన భవన నిర్మాణానికి వినియోగిస్తారు.

నిధుల సేకరణలో చురుకుగా పాలు వహించిందిగా జాతీయ సంఘం పార్టీ సభ్యులకు, హితైషులకు విజ్ఞప్తి చేసింది



మొయిదావిజయరాంపురం గ్రామసేవక్ సమాజ్‌వారి అధ్వర్యమున ఇటీవల ఏకాభవంట్నంలో నిర్వహించబడిన "బాలల పేసవిపెలవు గృహము లో పాల్గొన్న విద్యార్థులు విద్యాశాఖామాత్యులు శ్రీ పి వి జి రాజుగారిని సందర్శించినప్పటి చిత్రం టి బాబాజీ విశ్వనాథం రామారావు (శిబిర ప్రధాన నిర్వాహకుడు) పి వి జగన్నాథరాజు (సమాజ్ అధ్యక్షులు) శ్రీ పి వి జి రాజు (విద్యాశాఖామాత్యులు) డా జి సుబ్బరాజు (లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు) ఎ ఆంజనేయరాజు కె ఆదినారాయణగార్లు

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15 వ పెయింట్ జార్జ్ కోటకు వచ్చిన గవర్నర్ శ్రీ వి షీ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ స్వాగతం చెబుతున్నప్పటి చిత్రం

'స్కూటర్ల మోటారు సైకిళ్ధర రు. 1500 లకు తగ్గించాలి'

లేకపోతే ప్రభుత్వమే పరిశ్రమలను చేపటవలసివస్తుందని కృష్ణమాచారి హెచ్చరిక

న్యూఢిల్లీ ఆగస్టు 19 మోటారు సైకిళ్లు స్కూటర్ల ధరలను దాదాపు 1500 రూపాయలకు తగ్గించకపోతే అయా పరిశ్రమలను ప్రభుత్వమే చేపట్టే విషయం ఆలోచించవచ్చునని కేంద్రమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడు మోటారు సైకిళ్లు స్కూటర్ల ఉత్పత్తిదారులను హెచ్చరించారు

పూనా న్యూఢిల్లీకి వెళ్ళి రావటానికి మోటారుసైకిలే పాధనమని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

నేడిక్కడ జరిగిన మోటారు పారిశ్రామికుల అనుబంధ పరిశ్రమలవారి సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కృష్ణమాచారి మోటారు సైకిళ్ళ ఉత్పత్తి పరిశ్రమ చాల విరాళాజనకంగా ఉందనిఅన్నారు

పెట్టుబడిపనులు కిత్యధిక ప్రాధాన్యత యివ్వాలనీ, అయితే దిగుమతి చేసుకునే వస్తువులకుబదులు దేశపరమైనవి వినియోగించే విషయంలో ఏమి చేయాలో పరిశీలించాల్సిన అవసరం ఉందని అయన అన్నారు —

విదేశీ ద్రవ్యభారాన్ని తగ్గించే విషయం ప్రస్తావించి దిగుమతుల నిర్వహణకు వత్రమే పోలీసా 80 కోట్ల రూపాయలవుతోందనీ విదేశీద్రవ్యస్థితి క్లిష్టంగానే ఉండబోతున్నందు అంశాలనీ ఆలోచించి చేయవలసిందేమిటో జాబితా తయారుచేయాలని అయన అన్నారు.

మోటారు తదితర అనుబంధ పరిశ్రమల సమస్యలు ఎరికలించటానికి జరిగిన ఈ సమావేశం దేశీయ వస్తువినియోగాన్ని అధికం చేసేదిప్రాధాన్యత దిగుమతి చేసుకోవలసిన పెట్టుబడి వస్తువులకు తగు విదేశీ ద్రవ్యాన్ని కేటాయించటం, పరికరాల తయారీకి కావలసిన ప్రత్యేక ఉక్కు తగినంతగా ఉత్పత్తి చేయటం, దిగుమతులలో జాప్యాన్ని తొలగించటం, ముడిసరుకుల దిగుమతి, అనుబంధ పరిశ్రమలపాత్ర మున్నగు విషయాలు చర్చించింది

సమావేశానికి కేంద్ర మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు

దేశంలోని కొన్ని పరిశ్రమలు చాలకాలంగా మోటారుకార్లు తయారు చేసున్నవాటిలో దేశీయ వస్తువినియోగం ఇంకా చాల తక్కువగా ఉందనీ, ఉత్పత్తి పెంపటంలో దిగుమతులు పెరుగాలనే ధోరణి వస్తున్నదనీ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు

1958 చివరకు మోటారు శకటాలలో దేశీయ వస్తువినియోగాన్ని 90 శేకి అంతకు మించిన శాతంవరకూ పెంచటం కొరకు విడిభాగాలు పెట్టుబడి వస్తువులపై పెట్టుబడి పెట్టాలో సలహాయివ్వాల్సిందని శ్రీ సుబ్రహ్మణ్యం పారిశ్రామికులను అర్థించారు

నిధుల అందుబాటు పరిస్థితి దృష్ట్యా మోటారుకార్ల ఉత్పత్తికి ప్రసుతం తక్కువ ప్రాధాన్యత యివ్వక తప్పలేదనీ, అందువల పునఃసమీక్ష అవసరమైతే కార్ల ఉత్పత్తికి కావలసిన దిగుమతులను తగ్గించవలసి రావచ్చునని అయన అన్నారు

సైకిళ్ళయుగంనుండి మోటారు సైకిళ్ళు యుగానికి, అందుబాటులో ఉన్న నిధులపై అట్టే భారం లేకుండా పరిణామం రావాలనీ ఇందుకు కొంత కాలం పడుతుందనీ, మోటారు సైకిళ్లు స్కూటర్ల లో దేశీయ భాగాల వినియోగం అధికం చేయటం అత్యావసరమనీ, మోటారు సైకిళు స్కూటర్ల ఉత్పత్తి రంగంలోని లైసెన్సులు యిచ్చిన పరిశ్రమల సంఖ్య అర్థికంగా లాభదాయకంగా కనిపించటం లేదనీ, వీటిలో కొన్నిటిని రద్దుచేసి మిగిలిన వానిని బిలీ వాలుచేసే విషయం ఆలోచించదగినదనీ తమశాఖ ఈ విషయం ఆలోచిస్తోందనీ, పారిశ్రామికులు తమ సలహా యివ్వాలనీ శ్రీ సుబ్రహ్మణ్యం కోరారు

మోటారు శకటాలలో వస్తువుల వాడకాన్ని తగ్గించటానికి వీలుగా అందరికీ పనికివచ్చే వాటి విషయంలో పెద్ద పరిశ్రమలవారు సలహా యివ్వాలని మంత్రి అన్నారు —

ప్రణాళికా సంఘంలోని పరిశ్రమల వ్యవహారాల సభ్యుడు శ్రీ టి ఎన్ సింగ్ మాటాడుతూ ప్రధానంగా వాణిజ్య శకటాలకు, తిరువాతి, మోటారు సైకిళ్ళు స్కూటర్లకూ, ఐ తిరువాతి ప్రయాణికుల కార్లకూ ప్రాధాన్యత యివ్వాలన్నారు

శ్రీ కృష్ణమాచారి తమ ప్రసంగంలో పారిశ్రామిక సామ్రాజ్య నిర్మాణ ధోరణిని, ఒక పరిశ్రమ తనకు కావలసిన సమస్త వస్తువులనూ ఉత్పత్తి చేసే పరిశ్రమలన్నిటినీ నిర్మించుకునే ధోరణిని ఖండించి పారిశ్రామికులు నాణ్యతను, తక్కువ ధరను రెంటినీ విస్మరించరాదన్నారు

ప్రధాన ఉత్పత్తి దారులు, అనుబంధ పారిశ్రామికుల సంయుక్త సంఘమొకటి సెప్టెంబర్ 15 వ తేదీకి తన నివేదికను ప్రభుత్వానికందచేయాల్సి ఉంది ఈ నివేదికను ప్రభుత్వం పరిశీలించిన తరవాత ప్రణాళికా సంఘానికి నిర్దిష్ట ప్రతిపాదనలు చేయబడవచ్చు

పశ్చిమ ఇరియన్లో పోరు నిల్పుదల

దిహేగ్, ఆగస్టు 18 పశ్చిమ ఇరియన్‌లో ని ఇండోనేషియా సేనలూ, డచ్చివారు బలాపోరు నిల్పివేసినట్లు హాల్లాండియాలో నేడుఅధికారికత్యా ప్రకటించారు ఈ సమాచారం డచ్చి వార్తాసంస్థద్వారా తెలిసింది

బ్రిటిష్ కంపెనీనుంచి బాంబర్ల కొనుగోలు

భారతప్రభుత్వ సంకల్పం రష్యానుండి మిగ్‌లను కొన్నా పాశ్చాత్యమార్కెట్ వదులుకోదని వెల్లడి

న్యూఢిల్లీ ఆగస్టు 19

మిగ్‌విమానాల వ్యవహారం పూర్తయినప్పటికి పరికరాలు సామగ్రి కోసం రక్షణశాఖ పాశ్చాత్యమార్కెట్లను వదలుకుంటుందని అనుకోనక్కర్లేదు ఇంగ్లీష్ ఎలెక్ట్రిక్ సంస్థనుంచి కొద్దిగా కాన్‌బెర్రా బాంబర్లు కొనుగోలుచేసే ప్రతిపాదన లున్నాయి ఇవి ఇప్పుడు వున్న బాంబర్ల స్థానంలో పనిచేస్తాయి

ఇంగ్లీష్ ఎలక్ట్రిక్ ఇట్టి బాంబరు 12 తయారు చేసింది ఇంతవరకు వీటిని వాడే దేశాలకు వీటిని అమ్మతగు భారతప్రభుత్వం పాటు న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాలుకూడా వీటికై ఆసక్తిగా వున్నాయి ఈ బాంబర్లకు సమస్త సైన్య పరికరాలను అమర్చుతారు

ఇరిగాక ఫ్రెంచి హెలికాప్టరు అలౌయెట్ (బార్క్) కొనుగోలు ప్రయత్నంకూడా వున్నది అలౌ బ్రులో వీటి బట్వాడాకొద్దిగా ప్రాధాన్యత వుంటుంది డిసెంబరువరకు జరగవుంది పదాతి దళాలకు, వైమానిక బలాల అవసరాలను తీరుస్తూ విమాన వాహకనౌక "విక్రాంత్"కు కొన్ని హెలికాప్టర్లు కావాలని నౌకాబలం కోరింది ఫ్రెంచి హెలికాప్టర్లు 17 కేజీల అడుగుల ఎత్తుకు ఎగరగలవు

హెలికాప్టర్ల ఉత్పత్తి విదేశాలలో క్రమంగా జరగవుంది ఫ్రెంచి కర్మాగారాలు భారతి కొత్త పరికరాలనిపుడు మొదటగా వీటిభాగాల కూర్పు ఇక్కడజరగవుంది ఏమయినా ఉత్పత్తి పనులలోనుంచి ఖర్చుతగ్గుమయిన నిర్ణయాలను ఏర్పరచాలని తీసుకోగల దీనికి కారణం విదేశీద్రవ్యం వంటనే లక్షించబోవడమే

జాన్ సెంటు ఫ్రెంచిసంస్థ "ఆపద ఏవియేషన్"తో పట్టుదలపై సంతకాలు జరిగాయంటున్నారు వివరాలు తెలియలేదు అయితే హెలికాప్టర్ మొదటి పరిశీలనా అయ్యాక కొద్దిగా వివరాలు అందవచ్చు

సాహినీస్ (మద్రాస్) ఫోన్ 88310
రాజకుమారి థియేటర్ యజమాన్యం వారు
పాండీ బజార్ - టి' నగర్
రోజూ మ 3, సా 6-15, రా 9-30 కి (అందరికి)
ఎనిమిదవ వారం తంతా దెబ్బ!
ఈ యేడాది మేటిచిత్రం' అని ప్రపంచ విమర్శకులనుండి అవార్డుపొందినచిత్రం
బొంబాయి కలకత్తా, న్యూఢిల్లీ, అహమదాబాద్ నందు లక్షలాది ప్రజలు కడించిన రికార్డుల బద్దలకొట్టింది! మీరు ఇట్టి ఉద్రిక్త సన్నివేశాలు ఉత్కంఠాన్ని మరి చిత్రంలోను కూడలేదు
'నవరోన్ ఫిరంగులు'
(కలరీ & సినిమాస్కోపు)
గ్రెగరీ పెక్ — డేవిడ్ నివెన్
అడ్వాన్స్ బుకింగ్, కడపటి ఆట తిర్వాతి బస్సుల వసతి గలదు.

డాక్టర్ వృత్తి చేయండి!

విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూటర్ ద్వారా హోమియోపతి చదివి, సర్టిఫికెట్ తీసుకుని ప్రాక్టీసు పెట్టండి
ప్రాస్పెక్టస్ ఉచితం వెంటనే వ్రాయండి.
INDIAN HOMOEOPATHIC COLLEGE (APM) JULLUNDUR CITY

విరేచనము క్రమంగా లేనప్పుడు

లాక్సిల్ వాడండి
చాకలెట్ మాదిరి చక్కగా రుచిగా వుండు విరేచన ఔషధము
బెంగాల్ కెమికల్ కలకత్తా : బొంబాయి కాన్పూర్

WRIGHTS
రైట్స్ ఒలింపిక్ సైకిల్ సీట్లు


90/3B ఒలింపిక్ ట్రిబుల్ కాయిల్ తోలు సీటు
మీరు చక్కని కొత్త సైకిలు కొనేటప్పుడు చక్కని దృఢమైన సీటుకూడా వుండాలిగదా మరి! ప్రయాణం చేసేటప్పుడు బాధాకరంగా వుండకూడదు. అందుకోసం రైట్స్ ఒలింపిక్ సీటునే కొనండి
రైట్స్ ఒలింపిక్ సీట్లలో రెండురకాలున్నాయి-90/3B ఒలింపిక్ ట్రిబుల్ కాయిల్ తోలుసీటు, 95/IS ఒలింపిక్ సింగిల్ కాయిల్ తోలు సీటు రెంటికి ముందు భాగంలో లూపు వుంటుంది రెండూ శ్రేష్ఠమైన తోలుతో అమర్చబడినవే చాలాకాలం మన్నుతాయి.
హెర్క్యులిస్, ఎలిప్స్ కొత్తసైకిళ్ళలో రైట్స్ ఒలింపిక్ సీట్లు అమర్చబడినవి.
దృఢంగా వుంటుంది...
ముచ్చటగొలుపుతూ వుంటుంది—
హాయినిస్తుంది

వలిగిపోయి అవసరాలేకైకిలు సీటుమీద కూర్చొని తొక్కడం బాధగావుంటుంది కాని ఒలింపిక్ సీటు అలా కాదు ఎన్నేళ్లు వాడినా దాని ఆకృతి మారదు.
ఒలింపిక్ సీటును మంచి తోలు ఉపయోగించవలసి తోంది. ఇది దృఢంగాను చక్కగానూ వుంటుంది.
దృఢంగా వుండనే విషయాన్ని మీరే చూసుకోండి ఒలింపిక్ సీటును నొక్కి చూస్తే అది దృఢంగా వున్నట్లు మీకే తోస్తుంది.
ఎగుడు దిగుడు రోడ్లమీద వెళుతున్నా ఒలింపిక్ సీటుకు వాటుగు దుద్దుతో స్ప్రింగు వుండడంమూలాన బాధ అనిపించదు
Member TI Group
నిర్మాతలు:
రైట్ శాడిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు (మదరాసు)
JWT/TI/WS/1672Rev.

రష్యన్ పోలీసుల చేతిలో యువనిర్వాసి దారుణమృతి

బెర్లిన్ అడ్డుగోడ దాటుతూండగా కాల్పులకు బలి' పశ్చిమబెర్లిన్లో ఉద్రేకం

బెర్లిన్, ఆగస్టు 19 బ్రిటిష్ ప్రాంతంలో సోవియెట్ యుద్ధవీరుల స్మారక చిహ్నం గల ప్రదేశానికి రష్యన్ గార్డులను కాపాడుతున్న బస్సుపై వెయ్యిమంది పశ్చిమ బెర్లిన్లు రాళ్లు సీసాలు రువ్వారు

ఆ బస్సు వస్తుందని తెలిసి, 'చెక్ పాయింట్ చార్లీ'వద్ద గుంపులు గుంపులుగా చేరి బస్సు రాగానే, పోలీసుల అడ్డును భేదించుకొని దానిమీద విరుచుకుపడ్డారు తూర్పు పశ్చిమ బెర్లిన్ వగరాలకి విదేశీయుల రాకపోకలకు ఈ 'చెక్ పాయింట్ చార్లీ'ఒక్కటే మార్గం బస్సునిచ్చి ఆక్కడే ఆగింది దానిని కాంటతీసుకు పోవడానికి పశ్చిమ బెర్లిన్ పోలీసు కారు ఒకటి వచ్చి యున్నది

ఈ తీవ్ర కేంద్రం చేరుకోకుండా దూరంగా వుంచబడిన జనం పోలీసుల అడ్డు తొలగించుకొని త్రోసుకువచ్చారు డ్రైవరు వెంటనే బస్సును స్టార్టు చేసి జంట్లకి పోనిచ్చాడు, రాళ్ళు దెబ్బలు, సీసాల విసర్లు తగిలి బస్సులోని మూడు కిటికీ అద్దాలు పగిలిపోయాయి బస్సు వెంటనే అతివేగంగా వెళ్ళిపోయింది బందలాడిజనం దానివెనకాల ఎరుగెత్తగ

నిన్న జరిగిన ఒక అతివిపాద సంఘటనే ఈ గలాభాకు అంతటికీ మూల కారణమని తెలుస్తోంది ఆ సంఘటన జరిగిన అనంతరం నిన్న కూడా ఇదే విధంగా సందర్భగోళం జరిగింది

అమెరికన్ ప్రాంతంలోకి తప్పించుకొని రావడానికి ప్రయత్నిస్తున్న ఒక యువ నిర్వాసిని తూర్పు బెర్లిన్ పోలీసులు తుపాకితో కాల్చివేశారు ఒక గంటసేపటివరకు గుండు తగిలిన తోటనుంచి రక్తం స్రవిస్తూ బాధతోర్వలేక కేకలు వేస్తూ క్రిందపడివున్న ఆ యువకుణ్ణి చూసినవారెవరూ లేకపోయారు బందలాడి పశ్చిమ బెర్లిన్ పౌరులు ఆ భీకర దృశ్యాన్ని చూస్తూ, నిస్సహాయంగా నిలుచుండిపోయారు గంటకు పైగా గడిచిన తర్వాత అతణ్ణి అక్కడనుంచి లాక్కు పోయారు తూర్పు జర్మన్ గస్తీ పోలీసులు కనపడగానే, గుంపుగా చేరిన బెర్లిన్ పౌరులు ఉద్రేకతో, 'హంతకులు మీరే' అంటూ అరిచారు ఆ యువకుడు చనిపోయిన ప్రదేశంవద్ద రెండు క్రీస్తు శిలువలు వెలుగుతో నిర్మించి, ఆచోట పుష్పగుచ్ఛాలంచారు

నిన్న జరిగిన ఈ సంఘటనలో పశ్చిమ బెర్లిన్లు వికలమనస్కులయి, నేడు కూడా ప్రదర్శనలను కొనసాగించారు ఎవరికీ గాయాలు తగులలేదు ఎవరినీ అరెస్టు చేయలేదు

అకాలీదళ కార్యకర్తల అరెస్టులు కొనసాగింపు

తమ నాయకునిపై తారాసింగ్ అనుచరుల సంపూర్ణ విశ్వాసం ప్రకటన

అమృతసర్, ఆగస్టు 19 శాంతి భద్రతలకు భంగం కలగకుండా విహరించడానికి అకాలీపక్షులలోని ఉభయ వర్గాల కార్యకర్తలను కొంతమందిని పోలీసులు నేడు అరెస్టుచేశారు

అకాలీలను అరెస్టుచేయడం ప్రారంభించి నేటికిది రెండవరోజు నేడు అరెస్టయిన 32 మందితో కలిపి మొత్తం ఇంతవరకు 182 మంది అకాలీలు అరెస్టయినట్లు

ఇటీవల అరెస్టయినవారిలో అకాలీదళ కార్యాలయంలోకి బలవంతంగా ప్రవేశించడానికి యత్నించిన ఎనిమిదిమంది అకాలీ కార్యకర్తలు కూడా వున్నారు

అరెస్టులనుంచి తప్పించుకొని తలదాచుకోవడానికి స్వర్ణదేవాలయంలో కొంతమంది ఫతేసింగ్ తారాసింగ్ వర్గాల కార్యకర్తలు ప్రవేశించారనే వదంతి వ్యాపించినందున దేవాలయం చుట్టూలలో పహరాను కట్టుదిట్టం చేశారు

గురు రామదాస్ పరగ్, శిరోమణి అకాలీదళ కార్యాలయం ప్రాంతాలలో సివిల్ పోలీసులు పహరా కాస్తున్నారు

దేవాలయంలోకి మామూలుగా రాకపోకలు జరుగుతున్నాయి

పోలీసుల చర్యపై అకాలీల నిరసన

మాస్టర్ తారాసింగ్ ఏర్పాటుచేసిన నేడు స్వర్ణదేవాలయంలో గురు రామదాస్ పరగ్‌లోకి పోలీసులు ప్రవేశించి, అకాలీ కార్యకర్తలను అరెస్టు చేయడంపై అకాలీలు తమ తీవ్ర విరసనను వ్యక్తీకరించారు శ్రీ తారాసింగ్ ప్రస్తుతం ధర్మశాల జైలులో వున్నారు

సర్వదేవాలయ ప్రాంగణంలో 'అకాలీ తత్త్వ'వద్ద జరిగిన ఈ సమావేశంలో అకాలీదళ కార్యాలయాన్ని బలప్రయోగంచేసి, ఆక్రమించారని ఖండించారు

అకాలీదళ కార్యవర్గ అధ్యక్షుడు శ్రీ ఆత్మాసింగ్ భాని అధ్యక్షతన సమావేశం 850 మందిని ఆహ్వానించగా, 227 మంది శిరోమణి అకాలీదళ కార్యాలయం ప్రాంతాలనుంచి ప్రతిధ్వనిగా వచ్చారు

అకాలీదళ అధ్యక్షులను కర్ఫ్యూట్ హౌస్ సమావేశానికి పిలిపించి గురు రామదాస్ పరగ్‌లోని, తదితర ప్రదేశాలలోకి పోలీసులు ప్రవేశించడానికి అనుమతించకపోవడంతో, నారుధియులను పారి అనుయాయులను కుటీల మనస్తత్వంతో అరెస్టు చేశారని అతిర్వాదంలో పేర్కొన్నారు

శాంతి భద్రతల పరిరక్షణ అనే పేరుతో పరిస్థితులను ప్రభుత్వం తనకు అనుకూలంగా వినియోగించుకున్నదని విమర్శించారు

తిరుగుబాటువర బాయికుడు పంత్ ఫతేసింగ్‌ను పార్టీనుంచి తొలగించాలని సూచిస్తూ మాస్టర్ తారాసింగ్ వారు కత్వంపై తమ సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు

పార్టీ క్రమశిక్షణకు లోబడకుండా, వ్యక్తిగత కార్యకలాపాలలో పాల్గొన్న కొందరు సభ్యులపై తగు చర్య తీసుకొనే అధికారం కార్యవర్గానికి అప్పగించారు

ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీ

ఫీజుల పెంపుపై ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 19 — ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీ ఫీజులు పెంచడంపై ఆందోళన జరిగిందనీ, ఆందోళనకారులకు పోలీసులకు ఘర్షణ జరిగిందనీ, ఆందోళనకారులు పోలీసు వాహనాన్ని ధ్వంసం చేశారనీ, ఆందోళనకారులు పోలీసులపై రాళ్ళు విసిరారనీ, పోలీసులు లాఠీచార్జి చేశారనీ, ఆందోళనకారులు పోలీసులపై కారంపొడి చల్ల